News Daily
ఎడిటర్ : B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 02 | సంచిక :187 | ఖమ్మం | శనివారం, ఆగస్టు 24, 2024 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## గ్రామాల అభివృద్ధికి
# పునరంకితం

- పల్లె అవసరాలు తెలుసుకోవడానికే గ్రామసభల నిర్వహణ
- రూ.4,500 కోట్ల ఉపాధి పనులకు ఆమోదం
- పంచాయతీలకు త్వరలోనే మరో రూ.1,100 కోట్ల విడుదల
- కోనసీమ జిల్లా వానపల్లి గ్రామసభలో ముఖ్యమంత్రి చంద్రబాబు



వైకాపా పాలనలో పంచాయతీలకు వచ్చిన ఆర్థిక సంఘం నిధులను ఇతర అవసరాలకు మళ్లించి సర్పంచులను ఉత్సవ విగ్రహాలుగా మార్చారని ముఖ్యమంత్రి చంద్రబాబు దుయ్యబట్టారు. తాము అధికారంలోకి వచ్చిన తరువాత రూ.998 కోట్లు పంచాయతీ ఖాతాల్లో వేశామని, త్వరలో మరో రూ.1,100 కోట్లు జమ చేస్తామని ప్రకటించారు. గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి కూటమి ప్రభుత్వం పునరంకితమవుతుందని ప్రకటించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట మండలం వానపల్లిలో సర్పంచి పల్లి భీమారావు వివరాలు 2లో..





# పీసీసీ చీఫ్ ఎవరో తేల్చేస్తారా?

## ఢిల్లీలో ఏఐసీసీ కీలక సమావేశం

- హాజరైన సోనియా, రాహుల్,ఖర్గే
- రాష్ట్రం నుంచి సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి, ఇన్ చార్జి దీపాదాస్ మున్షి
- ఆరు మంత్రి పదవులపైనా చర్చ
- అందరి చూపు హస్తిన వైపు

తెలంగాణ పీసీసీ చీఫ్ ఎవరో తేల్చేందుకు రంగం సిద్ధమైనట్టు తెలుస్తోంది. ఈ మేరకు కొద్దిసేపటి క్రితం ఏఐసీసీ హెడ్ క్వార్టర్స్ లో పార్టీ కీలక నేతలు మల్లికార్జున ఖర్గే, సోనియాగాంధీ, రాహుల్ గాంధీ ఢిల్లీలో సమావేశమయ్యారు. ఏఐసీసీ నుంచి పిలుపు రావడంతో నిన్న రాత్రి సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్ చార్జి దీపాదాస్ మున్షి ఢిల్లీ వెళ్లిన సంగతి తెలిసిందే.

పీసీసీ చీఫ్? గా రేవంత్ రెడ్డి పదవీకాలం ముగియడంతో కొత్త అధ్యక్షుడి కోసం పలువురు ప్రయత్నాలు మొదలు పెట్టారు. పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్లు బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్, జగ్గారెడ్డి, అంజన్ కుమార్ యాదవ్ తో పాటు మాజీ ఎంపీ మధుయాష్కి, మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మహబూబాబాద్ ఎంపీ బలరాంనాయక్ పేర్లు ప్రధానంగా వినిపించాయి. ఆ తర్వాత ఐదు పేర్లు తెరమీదకు వచ్చాయి.

అందులో మహేశ్ కుమార్ గౌడ్, బల్ రాంనాయక్, అడ్లూరి లక్షణ్? కుమార్, సంపత్ కుమార్, మధుయాష్కీ పేర్లు గట్టిగానే వినిపించాయి. ప్రాంతాల వారీగా చూసినా సీఎం రేవంత్ రెడ్డి దక్షిణ తెలంగాణకు చెందిన వారు. పీసీసీ చీఫ్ ఉత్తర తెలంగాణ ప్రాంతానికి చెందిన వారికి ఇవ్వాలని అధినాయకత్వం భావిస్తే ఈ ముగ్గురు నేతల పేర్లు ప్రధానంగా పరిశీలించే అవకాశం ఉంది. వారిలో బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్(నిజామాబాద్), బలరాం నాయక్(ఉమ్మడి వరంగల్), అడ్లూరి లక్ష్మణ్? కుమార్ (ఉమ్మడి కరీంనగర్) ముందున్నారని తెలుస్తోంది. సామాజిక వర్గాల ప్రాతిపదికన వివరాలు 2లో..

## అపోహలకు గురిచేసే ప్రశ్నలు అడగొద్దు



- ఏపీలో అధికారంలోకి వస్తే స్కిల్ సెన్సస్ చేపడతామన్న కూటమి
- నైపుణ్య గణనపై మంత్రి నారా లోకేశ్ సమీక్ష
- మంగళగిరిలో పైలెట్ ప్రాజెక్టుగా నైపుణ్య గణన సర్వే

వివరాలు 2లో..

## నా ఇల్లు అక్రమమైతే కూల్చేయండి...

### హైడ్రా కమిషనర్‌ను ఆదేశిస్తున్నా!: మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి




- బీఆర్ఎస్ వాళ్లు వెళ్లి కొలిచి... అక్రమమని తేలితే కూల్చేసుకోండని సవాల్
- హైడ్రాను మంచి ఉద్దేశంతో తెచ్చామన్న మంత్రి
- 100 రోజుల్లోనే 5 గ్యారెంటీలను అమలు చేశామన్న మంత్రి

హిమయత్ సాగర్ ప్రాంతంలో ఎఫ్‌టీఎల్ పరిధిలో తనకు ఫామ్ హౌస్ ఉందని బీఆర్ఎస్ మీడియా బురద జల్లుతోందని, తన ఇల్లు అక్రమంగా ఉంటే... వెంటనే కూల్చివేయాలని హైడ్రా కమిషనర్‌ను ఆదేశిస్తున్నానని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. అధికారులకు బదులు బీఆర్ఎస్ వాళ్లే వెళ్లి కొలవాలని, అక్రమమని తేలితే కూల్చేసుకోండని కేటీఆర్, హరీశ్ రావులకు సవాల్ విసిరారు. హైడ్రాను తాము వివరాలు 2లో..

## జెలెన్ స్కీ భుజంపై చెయ్యేసి... ఉక్రెయిన్ రాజధానిలో మోదీ పర్యటన



- ఉక్రెయిన్ లో భారత ప్రధాని పర్యటన
- కీవ్ లో యుద్ధ మృతులకు నివాళులు అర్పించిన మోదీ
- ఈ యుద్ధం పిల్లల పాలిట వినాశకరం అంటూ ట్వీట్

వివరాలు 2లో..

## చంద్రబాబు ప్రెస్ మీట్ బాధను కలిగించింది



- అచ్యుతాపురం సెజ్ ప్రమాద బాధితులను పరామర్శించిన జగన్
- ప్రమాదం పగలు జరిగినా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని విమర్శ
- పరిహారం ఇవ్వకపోతే ధర్నా చేస్తానని హెచ్చరిక

వివరాలు 2లో..

## దమ్ముంటే... ఊళ్లల్లోకి రేవంత్ రెడ్డి సెక్యూరిటీ లేకుండా రావాలి

- తిరుమలగిరిలో బీఆర్ఎస్ నేతలపై దాడి, కొండారెడ్డిపల్లిలో జర్నలిస్టులపై దాడి చేశారని ఆగ్రహం
- దాడులకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డీజీపీకి ఫిర్యాదు
- పరిపాలించే సత్తా లేని సన్నాసి అంటూ రేవంత్ రెడ్డిపై మండిపాటు



రైతు రుణమాఫీపై రేవంత్ రెడ్డి బండారం బయటపెడుతున్నందుకు ఇద్దరు మహిళా జర్నలిస్టులపై కాంగ్రెస్ గూండాలు దాడి చేశారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. "నేను ముఖ్య మంత్రిని అడుగుతున్నాను. నీ భాషలో చెప్పాలంటే దమ్ముంటే... వివరాలు 2లో..

## అన్నమయ్య డ్యామ్ వరద బాధితులను కలిసిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్


- 2021లో అన్నమయ్య డ్యామ్ కొట్టుకుపోయిన ఘటన
- భారీగా ప్రాణనష్టం
- పులపుత్తూరు గ్రామంలో పవన్ పర్యటన
- వరద బాధితులకు పలు హామీలు ఇచ్చిన డిప్యూటీ సీఎం



ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నేడు అన్నమయ్య డ్యామ్ వరద బాధితులను పరామర్శించారు. 2021 నవంబరు 19న అన్నమయ్య డ్యామ్ కొట్టుకుపోవడంతో ఊళ్లకు ఊళ్లే నామరూపా ల్లేకుండా పోయాయి. వివరాలు 2లో..

## కేంద్ర మంత్రి సింధియాతో రేవంత్ భేటీ..

### కేంద్ర ప్రభుత్వానికి సీఎం కీలక విజ్ఞప్తి



- డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్కతో కలిసి కేంద్రమంత్రితో రేవంత్ సమావేశం
- టీ-ఫైబర్ ప్రాజెక్టును భారత్ నెట్ ఫేజ్-3లో చేర్చాలని విజ్ఞప్తి
- డీపీఆర్‌ను ఆమోదించాలని కోరిన రేవంత్ రెడ్డి

వివరాలు 2లో..

# గ్రామాల అభివృద్ధికి పునరంకితం

- మొదటి పేజి తరువాయి

అధ్యక్షతన శుక్రవారం నిర్వహించిన గ్రామసభలో సీఎం మాట్లాడారు. ఈ గ్రామంలో సీసీ రోడ్లు, మురుగు కాల్వలు.. ఇలా 16 పనులకు రూ.10.20 కోట్లతో ఆమోదం తెలుపుతున్నట్లు ప్రకటించారు. 'గ్రామాల అభివృద్ధి గురించి ప్రజలంతా చర్చించాలనే ఉద్దేశంతోనే రాష్ట్రవ్యాప్తంగా 13,326 గ్రామాల్లో ఒకే రోజు పండగలా సభలు నిర్వహించాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌తో కలిసి నిర్ణయించాం. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద రూ.4,500 కోట్లు మంజూరు చేస్తున్నాం. ఈ ఏడాది 9 కోట్ల పని దినాలతో 54 లక్షల కుటుంబాలకు 100 రోజుల పని కల్పిస్తాం. రాబోయే ఐదేళ్లలో రాష్ట్రమంతటా 17,500 కి.మీ.సీసీ రోడ్లు, 10 వేల కి.మీ. డ్రెయిన్లు నిర్మిస్తాం. 2,500 కి.మీ. బీటీ రహదారులు, 4 లక్షల ఎకరాల్లో నరేగా పనులు, 5 లక్షల పంట కుంటలు, 1.50 లక్షల పశువుల షెడ్లు నిర్మిస్తాం. ఉపాధి హామీ పనిదినాలను 15 కోట్ల నుండి 21.50 కోట్లకు పెంచడంతోపాటు, దినసరి వేతనం పెంచేందుకు కృషి చేస్తాం' అని చంద్రబాబు వివరించారు.

డా.బీఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట మండలం వానపల్లి గ్రామసభకు హాజరైన నాయకులు

నరేగా ద్వారా 2014-19లో తాము 27,444 కి.మీ మేర సీసీ రోడ్లు నిర్మిస్తే వైకాపా వచ్చాక ఐదేళ్లలో 6,643 కి.మీ మాత్రమే వేశారని చంద్రబాబు విమర్శించారు. మరుగుదొడ్లు, చెత్త నుంచి సంపద కేంద్రాలు 9,830 నిర్మిస్తే.. జగన్ వాటికి వైకాపా రంగులు వేశారే తప్ప వినియోగించలేదని ఎద్దేవా చేశారు. వైకాపా నాయకులు నరేగాలో దొంగ బిల్లులు పెట్టి, పనులు చేయకుండానే ఇష్టారాజ్యంగా దోచుకొన్నారని ఆరోపించారు. ఐదు కోట్ల జనాభా ఉన్న ఆంధ్రప్రదేశ్‌లో 3.54 కోట్ల మంది గ్రామీణ ప్రాంతాల్లోనే నివసిస్తున్నారని.. గ్రామాలు అభివృద్ధి చెందితేనే దేశాభివృద్ధి సాధ్యమని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ఉచిత గ్యాస్ సిలెండర్ల హామీని త్వరలోనే అమలు చేస్తామని వెల్లడించారు.

గ్రామసభలో మాట్లాడుతున్న సీఎం చంద్రబాబు. వేదికపై మంత్రి వాసంశెట్టి సుభాష్, ఎంపీ హరీష్ మాథుర్, గ్రామ సర్పంచి పల్లి భీమారావు, కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, గ్రామ నాయకులు

**సాంకేతికతతో ప్రగతి పరుగులు**

సాంకేతికతను సమర్థంగా వినియోగించుకుంటే ప్రగతి పరుగులు పెడుతుందని, ప్రజలు సైతం అందిపుచ్చుకోవాలని చంద్రబాబు సూచించారు. 'పొలంలో పంటకు తెగులు పట్టిందో లేదో సెల్‌ఫోన్‌లో యాప్ డౌన్‌లోడ్ చేసుకుని ఫొటో పెడితే చెప్పేస్తుంది. డ్రోన్ల సాయంతో ఎక్కడ అవసరమో ఆ ప్రాంతంలోనే పురుగుమందు పిచికారీ చేయొచ్చు. నా చేతికి ఉన్న ఉంగరం నేను ఎంత నిద్ర పోయాను, నా శరీర సామర్థ్యం ఎలా ఉంది? గ్లూకోజ్ శాతం ఎంత ఉంది? జీవక్రియ ఎలా పని చేస్తుందో చెబుతుంది' అని వివరించారు. 'పాతికేళ్ల క్రితం సెల్‌ఫోన్ గురించి మాట్లాడితే.. అది భోజనం పెడుతుందా అని వైఎస్ అన్నారు. ఆ రోజు వస్తే సెల్‌ఫోన్ వల్ల కలిగే లాభాలు తెలుసుకుంటావని అన్నా' అని చంద్రబాబు గుర్తు చేశారు. పోలవరం ప్రాజెక్టులో రూ.900 కోట్లతో కొత్త డయాఫ్రం వాల్ నిర్మిస్తామని, లేకుంటే ఏదైనా ప్రమాదం జరిగితే గోదావరి జిల్లాలు కొట్టుకుపోయే స్థితి వస్తుందని చెప్పారు. జనాభా పెరుగుదలను ప్రోత్సహించే ఉద్దేశంతో స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇద్దరు పిల్లల నిబంధన తీసేశామన్నారు. భవిష్యత్తులో ఒక పిల్లాడు ఉంటే పోటీ చేసే అవకాశం ఇవ్వకపోయే పరిస్థితి వస్తుందేమోనని సీఎం వ్యాఖ్యానించారు.

# పీసీసీ చీఫ్ ఎవరో తేల్చేస్తారా?

- మొదటి పేజి తరువాయి

ఇప్పుడు చర్చ జరుగుతున్నట్టు సమాచారం. వీరిలో బీసీలకు ఇవ్వాలని భావిస్తే మహేశ్ కుమార్ గౌడ్ కు పీసీసీ చీఫ్? పదవి దక్కే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది.

ఎన్ ఎస్ యూఐ లో రాజకీయ జీవితాన్ని ప్రారంభించిన మహేశ్ కుమార్ గౌడ్ పార్టీకి విధేయుడిగా తన రాజకీయ ప్రయాణాన్ని సాగిస్తున్నారనే చర్చ ఉంది. దీంతో ఎస్టీకి ఇవ్వాలని భావిస్తే మాజీ కేంద్ర మంత్రి బలరాం నాయక్ పేరు తెరపైకి వచ్చే అవకాశం ఉందని సమాచారం. లంబాడా సామాజిక వర్గానికి చెందిన సీనియర్ నాయకుడిగా, కేంద్ర మంత్రిగా పనిచేసిన అనుభవం ఉన్న బలరాం నాయక్ కు ఇవ్వడం ద్వారా తాము గిరిజనుల పక్షమనే సంకేతాలు ఇవ్వాలని భావిస్తే ఆయనకు కేటాయించే అవకాశం ఉందని తెలుస్తోంది.

మాదిగ సామాజిక వర్గానికి ఇవ్వాలని ఏఐసీసీ అనుకుంటే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు ఇస్తారని ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే మాల సామాజిక వర్గానికి చెందిన మల్లు భట్టి విక్రమార్క డిప్యూటీ సీఎంగా ఉన్నారు. అదే సామాజికవర్గానికి చెందిన గడ్డం ప్రసాద్ కుమార్ స్పీకర్ గా ఉన్నారు. దీంతో మాదిగలకు చాన్స్ ఇస్తారనే ప్రచారం బలంగానే వినిపిస్తోంది. అదే జరిగితే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఉత్తర తెలంగాణ ప్రాంతానికి చెందిన మాదిగ సామాజిక వర్గం నేత కావడం కలిసివచ్చే అంశమనే విశ్లేషణలూ ఉన్నాయి. ఏది ఏమైనా ఏఐసీసీ ఈ దఫా తెలంగాణ పీసీసీ చీఫ్ ను తేల్చేస్తుందని సమాచారం.

**ఆరుగురు మంత్రులకు చోటు**

ప్రస్తుతం మంత్రి వర్గంలో ఆరు పోస్టులు ఖాళీగా ఉన్నాయి. నిజామాబాద్, ఆదిలాబాద్, హైదరాబాద్ జిల్లాల నుంచి ఎవరినీ నియమించలేదు. ప్రధానంగా రేసులో మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి,

మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి, చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి, ప్రేమ్ సాగర్ రావు, శ్రీహరి ముదిరాజ్, మల్ రెడ్డి రంగారెడ్డిలకు మంత్రిపదవి లభిస్తుందనే చర్చ జోరుగానే వినిపిస్తోంది. ఇదిలా ఉండగా మైనార్టీల నుంచి ఒకరికి అవకాశం కల్పిస్తారనే చర్చ కూడా ఉంది. వీరిలో ఎవరికి మంత్రి పదవి లభిస్తుందనేది అధిష్టానం పరిధిలో ఉంది. ఏఐసీసీ కీలక సమావేశంలో మంత్రిపదవుల అంశం కూడా చర్చకు వచ్చే అవకాశం ఉంది.

# దమ్ముంటే... ఊళ్లల్లోకి రేవంత్ రెడ్డి సెక్యూరిటీ లేకుండా రావాలి

- మొదటి పేజి తరువాయి

మగాడివైతే ఊళ్ళల్లోకి రా... సెక్యూరిటీ లేకుండా రా. పోలీసు బలగాలను, బ్యాంకు అధికారులను, వ్యవసాయ అధికారులు అడ్డం పెట్టుకొని కాదు... మేం కూడా వస్తాం.. నువ్వు కూడా రా. ఏ ఊరుకు పోదామో పోదాం... ఎక్కడ కూడా చారాణ రుణమాఫీ కాలేదు. ఎక్కడ కూడా రుణమాఫీ పూర్తి కాలేదు. ఈరోజు రైతులు భగభగ మండుతున్నారు. కాంగ్రెస్ నేతలు ఊళ్లలోకి వస్తే తరిమికొట్టాలని చూస్తున్నారు" అన్నారు.

ప్రజలను అడ్డుకోవడంలో తప్పు పోలీసులది కాదన్నారు. ముఖ్యమంత్రి, మంత్రులు, అధికార గణం చెప్పింది వారు చేస్తారన్నారు. ఈ తప్పంతా ముఖ్యమంత్రిది... పరిపాలించే సత్తా లేని సన్నాసి రేవంత్ రెడ్డిది అని మండిపడ్డారు. పోలీసులు కూడా అత్యుత్సాహం ప్రదర్శించవద్దని విజ్ఞప్తి చేశారు. అధికారం ఎవడబ్బ సొత్తు కాదన్నారు.

తిరుమలగిరిలో బీఆర్ఎస్ నేతలు, రైతులపై, కొండారెడ్డిపల్లిలో మహిళా జర్నలిస్టులపై దాడి జరిగిందని, దాడులకు పాల్పడ్డ వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ కేటీఆర్ తెలంగాణ డీజీపీని కలిసి వినతిపత్రం ఇచ్చారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.

**కాంగ్రెస్ గూండాలు దాడి చేశారు**

రుణమాఫీ పేరుతో కాంగ్రెస్ పార్టీ... రైతులను మోసం చేస్తోందని, దీనిని నిరసిస్తూ తెలంగాణవ్యాప్తంగా తమ పార్టీ నిరసనలు చేపట్టిందని కేటీఆర్ వెల్లడించారు. తిరుమలగిరిలో పార్టీ కేడర్‌తో కలిసి గాదరి కిశోర్ శాంతియుతంగా నిరసన చేపడుతుంటే... తాగిన మత్తులో అక్కడకు వచ్చిన కాంగ్రెస్ గూండాలు నిరసన శిబిరంపై సుతిలి బాంబులు వేసి, దాడులు చేసి, గుడ్లు, చెప్పులు, రాళ్లతో కొట్టి హింసకు తెగబడ్డారన్నారు.

అప్పుడే బీఆర్ఎస్ కార్యకర్తలు తిరగబడితే... కాంగ్రెస్ వారిలో ఒక్కరూ మిగిలి ఉండేవారు కాదన్నారు. కానీ ప్రజాస్వామ్యంలో హింస సమాధానం కాదని తమ వాళ్లు మౌనంగా ఉన్నారన్నారు. పోలీసులు కూడా కాంగ్రెస్ గూండాలకు వత్తాసు పలికారని ధ్వజమెత్తారు. ఇది రేవంత్ రెడ్డి అనే పిరికిపంద పాలనకు సంకేతమని ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఎందుకంటే ప్రజల్లోకి వెళ్లి రైతులకు సమాధానం చెప్పలేని దమ్ములేని దద్దమ్మ ఈ ముఖ్యమంత్రి అన్నారు.

రుణమాఫీపై ఎక్కడికైనా వెళ్లి రైతులను అడిగేందుకు సిద్ధమని తాము ముఖ్యమంత్రికి సవాల్ విసిరామన్నారు. కొడంగల్ లేదా కొండెరెడ్డిపల్లి రైతులను కూడా అడుగుదామని తాము చెప్పామన్నారు. కానీ సిగ్గులేకుండా ఆయన ఇరవయ్యోసారి ఢిల్లీకి వెళ్లారని విమర్శించారు. సిగ్గులేకుండా... ఢిల్లీకి తొత్తుగా... ఢిల్లీకి గులాంగా మారారని ఆరోపించారు. ప్రజలు అవస్థల్లో ఉన్నప్పుడు క్షేత్రస్థాయిలో తిరగాల్సిన సీఎం, మంత్రులు... పోలీసులను, కిరాయిగూండాలను అడ్డుపెట్టుకొని ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు.

**ఆ ఇద్దరికి సీఎం క్షమాపణలు చెప్పాలి**

నిన్న సీఎం సొంతూరు కొండారెడ్డిపల్లికి వెళ్లిన ఇద్దరు మహిళా జర్నలిస్టులు రైతు రుణమాఫీ గురించి అడుగుతుంటే అక్కడి కాంగ్రెస్ చిల్లరగాళ్లు, కిరాయిగూండాలు వారిపై దాడులు చేశారని మండిపడ్డారు. మహిళా జర్నలిస్టులపై దాడి చేయడమే కాకుండా, అచ్చంపేట నియోజకవర్గం నుంచి కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ పోలీస్ స్టేషన్ వరకు వారిని వెంబడించారన్నారు. సినిమాల్లో చూపించినట్లుగా వారిని కార్లలో అనుసరించారని ధ్వజమెత్తారు. వారిపై దాడి చేసినంత పని చేశారని, ఇది సీఎం నికృష్ట మనస్తత్వానికి నిదర్శనంగా చెప్పవచ్చని అన్నారు. ఆ ఇద్దరు ఆడబిడ్డలు ఏం తప్పు చేశారో చెప్పాలని నిలదీశారు. వారిద్దరికి సీఎం క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. నీ బండారం వారు బయటపెట్టినందుకు వారిపై దాడులు చేశారా? అని ధ్వజమెత్తారు. దాడి చేయడమే కాకుండా... సోషల్ మీడియాలో రోత ప్రచారం చేస్తున్నారన్నారు.

# నా ఇల్లు అక్రమమైతే కూల్చేయండి...

- మొదటి పేజి తరువాయి

ఓ మంచి ఉద్దేశంతో తెచ్చామన్నారు. ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ పరిధిలోని నిర్మాణాలను అనుమతించేది లేదన్నారు. అలాంటి కట్టడాలను కూల్చివేస్తున్నామన్నారు. అవన్నీ గత ప్రభుత్వం హయాంలో జరిగిన నిర్మాణాలేనని విమర్శించారు. ఆయన శుక్రవారం గాంధీ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడారు.

**100 రోజుల్లో 5 గ్యారెంటీలను అమలు చేశాం!**

ప్రభుత్వం ఏర్పాటైన 100 రోజుల్లోనే ఐదు గ్యారెంటీలను అమలు చేశామని మంత్రి అన్నారు. గత ప్రభుత్వం రూ.7 లక్షల కోట్ల అప్పులు చేసిందని, అయినప్పటికీ తాము హామీలు నెరవేర్చామన్నారు. ధనిక రాష్ట్రమని చెప్పి కేసీఆర్ ప్రజలను మోసం చేశారని మండిపడ్డారు. తాము ఇతర ఖర్చులను తగ్గించుకొని రుణమాఫీ చేశామన్నారు. 22 లక్షల మంది రైతులకు రూ.2 లక్షల వరకు మాఫీ చేశామన్నారు. రైతుల ఖాతాల్లో ఇప్పటికే రూ.18 వేల కోట్లు జమ అయ్యాయని, మిగిలిన రైతుల ఖాతాల్లోను మరో రూ.12 వేల కోట్లు త్వరలో వేస్తామన్నారు.

కేసీఆర్ ప్రభుత్వంలా తాము మోసం చేయడం లేదన్నారు. రుణమాఫీ విషయంలో గత ప్రభుత్వం రైతులను రెండుసార్లు మోసం చేసిందని మండిపడ్డారు. ఎన్నికలకు ముందు కూడా కొందరికే రుణమాఫీ చేశారన్నారు. ప్రచారం కోసం గత ప్రభుత్వంలా వేల కోట్ల రూపాయలను వృథా చేయడం లేదన్నారు.

ఉచిత విద్యుత్ కోసం 42 లక్షల దరఖాస్తులు మాత్రమే సక్రమంగా ఉన్నట్లు గుర్తించామన్నారు. తప్పులను సవరించి మరో 7 లక్షల మందికి పైగా ఉచిత విద్యుత్ వర్తింప చేస్తున్నామన్నారు. ఉచిత విద్యుత్, రూ.500కే గ్యాస్ రాయితీ లబ్ధిదారుల సంఖ్య నిత్యం పెరుగుతోందన్నారు. దరఖాస్తుల్లో తప్పులు ఉంటే సవరణలు చేస్తున్నట్లు చెప్పారు. 18 రాష్ట్రాల రెవెన్యూ చట్టాలను అధ్యయనం చేసి కొత్త ఆర్వోఆర్‌ను తీసుకువస్తున్నామన్నారు. ఇది దేశానికే రోల్ మోడల్ అన్నారు.

## జెలెన్ స్కీ భుజంపై చెయ్యేసి... ఉక్రెయిన్ రాజధానిలో మోదీ పర్యటన

భారత ప్రధాని నరేంద్ర మోదీ ఉక్రెయిన్ పర్యటనకు వెళ్లారు. ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలోదిమిర్ జెలెన్ స్కీతో కలిసి రాజధాని కీవ్ లో వివిధ ప్రాంతాలను సందర్శించారు. రష్యా దాడుల్లో మరణించిన ఉక్రెయిన్ ప్రజల స్మారక చిహ్నం వద్ద జెలెన్ స్కీతో కలిసి నివాళులు అర్పించారు. తన పర్యటన సందర్భంగా మోదీ... జెలెన్ స్కీని ఆప్యాయంగా హత్తుకున్నారు. యుద్ధంలో జరిగిన నష్టం తాలూకు ఛాయాచిత్ర ప్రదర్శనను తిలకించి, బాధను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జెలెన్ స్కీ భుజంపై ఆత్మీయంగా చెయ్యేసి, తామున్నామన్న భరోసా ఇచ్చేందుకు ప్రయత్నించారు. దీనికి సంబంధించి మోదీ ట్వీట్ చేశారు. ఈ యుద్ధం పిల్లల పాలిట వినాశకరం అని పేర్కొన్నారు. ప్రాణాలు కోల్పోయిన చిన్నారుల కుటుంబాల పరిస్థితిని తలచుకుంటే హృదయం ద్రవించిపోతోందని వివరించారు. ఈ కష్టాలను అధిగమించే ధైర్యం వారికి చేకూరాలని ప్రార్థిస్తున్నానని తెలిపారు.

## కేంద్ర మంత్రి సింధియాతో రేవంత్ భేటీ..

కేంద్ర టెలికం శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియాను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలిశారు. ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి కేంద్రమంత్రిని కలిశారు. టీ-ఫైబర్ ప్రాజెక్టును భారత్ నెట్ ఫేజ్-3లో చేర్చాలని వారు కేంద్రమంత్రిని కోరారు. ఇందుకు సంబంధించి సమర్పించిన డీపీఆర్‌ను ఆమోదించాలని కోరారు. కేంద్రమంత్రితో సీఎం, ఉపముఖ్యమంత్రి కాసేపు చర్చలు జరిపారు. తెలంగాణ ప్రాంతంలోని గ్రామాలు, మండలాలకు నెట్ వర్క్ కల్పించడమే టీ ఫైబర్ లక్ష్యమని ఈ సందర్భంగా సీఎం... కేంద్రమంత్రికి తెలిపారు. 65 వేల ప్రభుత్వ సంస్థలకు జీ2జీ, జీ2సీ సేవలు అందించడమే తమ లక్ష్యమన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో 63 లక్షల ఇళ్లకు ఇంటర్నెట్ సౌకర్యం కల్పిస్తామని చెప్పారు.

## అన్నమయ్య డ్యామ్ వరద బాధితులను కలిసిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

- మొదటి పేజి తరువాయి

నాడు పెద్ద ఎత్తున ప్రాణనష్టం జరిగింది. ఈ నేపథ్యంలో, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఇవాళ అన్నమయ్య జిల్లాలో పర్యటించారు. రాజంపేటలో ఆయనకు జనసైనికుల నుంచి ఘనస్వాగతం లభించింది. అనంతరం, ఆయన పులపుత్తూరు గ్రామానికి వెళ్లారు. అన్నమయ్య డ్యామ్ వరద బాధితులను కలిసి, వారిని పరామర్శించారు. వరద బీభత్సం తాలూకు ఫొటో ప్రదర్శనను తిలకించారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్... వరద బాధితులకు హామీలు ఇచ్చారు. ఇక్కడ 300 ఇళ్లు నిర్మిస్తామని, అందుకు సంబంధించి రూ.6 కోట్లు వెంటనే విడుదల చేస్తామని చెప్పారు. 5 సెంట్లు భూమి కోల్పోయి, కేవలం 1.5 సెంట్ల పరిహారం పొందినవారికి కచ్చితంగా 5 సెంట్లు ఇచ్చే బాధ్యతను తాను తీసుకుంటానని పవన్ స్పష్టం చేశారు. వరద నష్టం జరగకుండా రక్షణ గోడ నిర్మాణంపై త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. పంట నష్టంపై పరిహారం అందించే దిశగా చర్యలు తీసుకుంటామని అన్నారు. కాగా, వరద ప్రభావిత గ్రామాల్లో పర్యటించి, మరోసారి పూర్తి స్థాయి నివేదిక అందించాలని అన్నమయ్య జిల్లా జాయింట్ కలెక్టర్ ను డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆదేశించారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ... అన్నమయ్య డ్యామ్ వరద బాధితులను అన్ని విధాలుగా ఆదుకుంటామని చెప్పారు. గత ప్రభుత్వ తప్పులు సరిదిద్దేందుకు కలెక్టర్ ఆధ్వర్యంలో కమిటీ వేస్తామని తెలిపారు. వరద బాధితులు తమ సమస్యలను కమిటీ దృష్టికి తీసుకురావాలని సూచించారు. వరద ముప్పు నుంచి గ్రామాలు, పంటల రక్షణకు కరకట్ట నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. పులపుత్తూరులో ఇళ్లు నిర్మిస్తామని, పంట పొలాల్లో ఇసుక మేటలు తొలగిస్తామని పవన్ కల్యాణ్ హామీ ఇచ్చారు. అన్నమయ్య జిల్లాలో తన పర్యటన సందర్భంగా పవన్ కల్యాణ్ మైసూరువారిపల్లెలో నిర్వహించిన గ్రామసభకు కూడా హాజరయ్యారు.

## అపోహలకు గురిచేసే ప్రశ్నలు అడగొద్దు

ఏపీలో అధికారంలోకి వస్తే నైపుణ్య గణన చేపడతామన్నది కూటమి ఇచ్చిన హామీల్లో ఒకటి. ఈ హామీపై మంత్రి నారా లోకేశ్ దృష్టి సారించారు. నైపుణ్య గణన సర్వేపై ఇవాళ తన నివాసంలో అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కంపెనీలకు అవసరమైన నైపుణ్య శిక్షణ, యువతకు ఉద్యోగాల కల్పనే తమ లక్ష్యమని అన్నారు. నైపుణ్య గణన సర్వేలో ఈ రెండు అంశాలపైనే ప్రశ్నలు అడగాలని, అంతేతప్ప, అపోహలు కలిగించేలా ప్రశ్నలు ఉండకూడదని నారా లోకేశ్ స్పష్టం చేశారు. నైపుణ్య గణన సర్వేపై తొలుత మంగళగిరిలో పైలెట్ ప్రాజెక్టు చేపట్టాలని ఆదేశించారు. యువత విద్యార్హతలు, ఉద్యోగ ఉపాధి, నైపుణ్యాలతో కూడిన ఒక ప్రత్యేక రెజ్యూమేను ప్రభుత్వమే తయారు చేసేందుకే అవసరమైన సమాచారాన్ని సర్వే ద్వారా సేకరించాలని మంత్రి నారా లోకేశ్ అధికారులకు దిశానిర్దేశం చేశారు.

యువత తమ విద్యార్హతలు, నైపుణ్యాలను మెరుగుపర్చుకునే కొద్దీ, ఈ రెజ్యూమేను అప్ డేట్ చేస్తుండాలని పేర్కొన్నారు. ఈ డేటాను పరిశీలించేందుకు ప్రముఖ కంపెనీలకు అనుమతి ఇస్తామని, దాంతో, తమ అవసరాలకు తగిన అభ్యర్థులను ఆయా కంపెనీలు నేరుగా ఎంపిక చేసుకుంటాయని లోకేశ్ వివరించారు. ఓవరాల్ గా నైపుణ్య గణన వెనుక ప్రధాన ఉద్దేశం ఇదేనని స్పష్టం చేశారు.

## చంద్రబాబు ప్రెస్ మీట్ బాధను కలిగించింది

అచ్యుతాపురం సెజ్ లోని ఎసెన్షియా ఫార్మా కంపెనీ ప్రమాద బాధితులను వైసీపీ అధినేత జగన్ పరామర్శించారు. ఈ ఉదయం అనకాపల్లికి వెళ్లిన జగన్... ఉషా ప్రైమ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులతో మాట్లాడారు. వాళ్ల ఆరోగ్య పరిస్థితి ఎలా ఉందో వైద్యులను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించారు. అనంతరం మీడియాతో జగన్ మాట్లాడుతూ... అచ్యుతాపురం ఘటన బాధాకరమని చెప్పారు. ఫార్మా కంపెనీలో పట్టపగలు ప్రమాదం జరిగినా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని విమర్శించారు. కార్మికశాఖ మంత్రి దగ్గర కూడా వివరాలు లేవని అన్నారు. ప్రమాదంలో ఎంత మంది చనిపోయారో తెలియదని చెప్పారు.

బాధితులకు, మృతుల కుటుంబాలకు పరిహారాన్ని వెంటనే ఇవ్వాలని జగన్ డిమాండ్ చేశారు. పరిహారం ఇవ్వకపోతే తానే వచ్చి స్వయంగా ధర్నా చేస్తానని హెచ్చరించారు. బాధితులకు తాను అండగా ఉంటానని చెప్పారు. సీఎం చంద్రబాబు ప్రెస్ మీట్ తనకు బాధను కలిగించిందని జగన్ అన్నారు. ఇష్యూని డైవర్ట్ చేయడానికి చంద్రబాబు ప్రయత్నించారని విమర్శించారు. పరిశ్రమలపై ప్రభుత్వం పర్యవేక్షణ చేసి ఉంటే ఈ ప్రమాదం జరిగేది కాదని చెప్పారు. వీరి దృష్టి మొత్తం రెడ్ బుక్ పైనే ఉందని అన్నారు. రాజకీయ కక్షలు తీర్చుకోవడానికే ఈ ప్రభుత్వం ప్రాధాన్యతను ఇస్తోందని చెప్పారు.

# మఠంపల్లి వాసికి రాష్ట్ర కాంగ్రెస్ లీగల్ సెల్






- హర్షం వ్యక్తం చేసిన వారి మిత్రులు
- మాదిగ జర్నలిస్టుల ఫోరం జిల్లా జనరల్ సెక్రెటరీ
- వస్కుల రామయ్య
- తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ లీగల్ సెల్ కన్వీనర్ గా కండె వెంకటేశ్వర్లు

సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి రామయ్య ఆగస్టు 23: తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ లీగల్ సెల్ కన్వీనర్ గా మఠంపల్లి వాసి న్యాయవాది కండె వెంకటేశ్వరరావును నియమించడం పట్ల వారి మిత్రులు మాదిగ జర్నలిస్టు ఫోరం జిల్లా జనరల్ సెక్రటరీ వస్కుల రామయ్య (జయరాజ్)ఆనందం వ్యక్తం చేశారు.
సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గంలోని మఠంపల్లి మండల కేంద్రానికి చెందిన కండె వెంకటేశ్వరరావు ఖమ్మం జిల్లా కేంద్రంలో న్యాయవాదిగా విధులు నిర్వహిస్తున్నారు.
ఖమ్మం జిల్లా బార్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీగా ఇప్పటికే బాధ్యతలు నిర్వహిస్తున్న శ్రీ కండె వెంకటేశ్వరరావు కు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ లీగల్ సెల్ కన్వీనర్ గా మరియు హ్యూమన్ రైట్స్ ఆర్టిఐగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ లీగల్ సెల్ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ మరియు వైస్ చైర్మన్ సంజయ్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు.
ఈ సందర్భంగా న్యాయవాది వెంకటేశ్వరరావు విలేకరులతో చరవాణి లో మాట్లాడుతూ తన నియామకం పట్ల ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మరియు తెలంగాణ నీటిపారుదల శాఖ, పౌరసరఫరాల శాఖ మాత్యులు కెప్టెన్ ఉత్తంకుమార్ రెడ్డి రవాణా శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ ఖమ్మం జిల్లా మంత్రులు శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, శ్రీ తుమ్మల నాగేశ్వరరావుకి
ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## హరీష్ రావు రాజీనామా చేసి. చెప్పిన మాటకు కట్టుబడి ఉండాలి



సీ కే న్యూస్. చేగుంట ఆగస్టు 24. రిపోటర్ ( కొండి శ్రీనివాస్ )యాదాద్రి ఆలయ నిబంధనలు అతిక్రమించిన ఎమ్మెల్యే హరీష్ రావు పై చట్టరిత్య చర్యలు తీసుకోవాలి మెదక్ జిల్లా కాంగ్రెస్ నాయకులు బుడ్డ భాగ్యరాజ్.
ప్రముఖ పుణ్యక్షేత్రమైన యాదాద్రి ఆలయంలో నియమ నిబంధనలు అతిక్రమించి ఆలయంలో రాజకీయ కార్యక్రమాలు చేపట్టిన సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని మెదక్ జిల్లా కాంగ్రెస్ నాయకులు బుడ్డ భాగ్యరాజ్ డిమాండ్ చేశారు ఎండోమెంట్ ఆక్ట్7 ప్రకారం ఆలయంలో రాజకీయ కార్యక్రమాలు చేపట్టకూడదన్న విషయం హరీష్ రావు కు తెలియకపోవడం సిగ్గుచేటు అని విమర్శించారు ఆలయంలో రాజకీయ కార్యక్రమ పూజలు చేసి పవిత్ర యాదాద్రి ఆలయాన్ని హరీష్ రావు అపవిత్రం చేశారని అందుకు తెలంగాణ ప్రజలకు హరీష్ రావు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు రైతు రుణమాఫీ చేస్తే రాజీనామా చేస్తా అని మాట తప్పిన హరీష్ రావు ముందు రాజీనామా చేసి గుళ్ళు గోపురాలు తిరగాలని విమర్శించారు

## ఘనంగా సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ మనవరాల్ల జన్మదిన వేడుకలు...



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 23,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ మనవరాల్లు సయ్యద్ అరిఫ్- రఫియ దంపతుల కుమార్తెలు (అర్ఫియా,ఆసిఫా) కవలల మొదటి పుట్టినరోజు సందర్భంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు, సిబ్బందికి మరియు అంగన్వాడి కేంద్రాలలో, ప్రాథమిక పాఠశాలలో పిల్లలకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు.
ఈ సందర్భంగా వారందరూ ఈ చిన్నారులు ఎల్లప్పుడూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండి ఇటువంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కోరుకున్నారు..ఈ కార్యక్రమంలో పత్రికా మిత్రులు, స్నేహితులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

## సివిక్స్ అధ్యాపకున్ని నియమించాలి..

- మధ్యాహ్న భోజనం హామీ అమలు చేయాలి.
- పి డి ఎస్ యు




సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 23,
ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి డి ఎస్ యు ) ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సివిక్స్ సబ్జెక్టు అధ్యాపకుని నియమించాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇంటర్ విద్యార్థులకు ఇచ్చిన మధ్యాహ్న భోజనం హామీని అమలు చేయాలని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా పి డి ఎస్ యు భద్రాద్రి జిల్లా కోశాధికారి జె గణేష్ మాట్లాడుతూ ఇల్లందు ప్రభుత్వ జూనియర్ కళాశాల తో పాటు జిల్లాలోని పలు జూనియర్ కళాశాలలో హిస్టరీ, సివిక్స్ సబ్జెక్టు కలిపి ఒకరే అధ్యాపకుని ఎన్నో ఏళ్లుగా ప్రభుత్వం నియమిస్తు వస్తుంది. హిస్టరీ సబ్జెక్ట్ బోధించే అధ్యాపకుడే సివిక్స్ సబ్జెక్టు ని బోధించడం జరుగుతుంది. ఒక అధ్యాపకుడే రెండు సబ్జెక్టులు బోధించడం వలన అధ్యాపకులకు భారంగా, విద్యార్థులకు ఇబ్బందికరంగా ఉందని తక్షణమే సివిక్స్ సబ్జెక్టుకు అధ్యాపకుని నియమించాలని ఈ సమస్యపై గతంలో ఇంటర్ బోర్డు అధికారులకు, మాజీ విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి కి విన్నవించడం జరిగిందని అదేవిధంగా స్థానిక మాజీ ఎం.ఎల్.ఎ హరిప్రియకి కూడా తెలుపగా తాత్కాలిక పరిష్కారం చూపారే తప్ప సమస్యకు పూర్తి పరిష్కారం చూపలేదని ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఈ సమస్యను పరిష్కరించాలని దీని ద్వారా ఉపాధి అవకాశం పెరిగే అవకాశం కూడా ఉందని, అదే విధంగా ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయితే ఇంటర్ కళాశాలలో మధ్యాహ్న భోజనాన్ని అమలు చేస్తామని విద్యార్థులకు హామీ ఇచ్చారని ఆ హామీని నిలబెట్టుకోని తక్షణమే అమలు వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.
ఈ కార్యక్రమంలో నాయకులు నాగరాజు. సాయికుమార్. సంతోష్. కీర్తి. కుమార్. ప్రవళిక. తదితరులు పాల్గొన్నారు.

## టీ టిఫిన్ సెంటర్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్



సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి ఆగష్టు 23, టేకులపల్లి మండలం ముత్యాలంపాడు ఎక్స్ రోడ్డు లోని గవర్నమెంట్ హాస్పటల్ ఎదురుగా (చాయ్ దునియా) టి టిఫిన్ సెంటర్ ను శుక్రవారం ప్రారంభించారు. కాంగ్రెస్ జిల్లా నాయకులు కోరం సురేందర్ టీ టిఫిన్ సెంటర్ ప్రారంభోత్సవంలో పాల్గొన్నవారు. వైస్ ఎంపీపీ ఉండేటి ప్రసాద్, బానోతు రవి, మాలోత్ రాందాస్,అజ్మీర శివ,లాకావత్ లింబ్య, అంతోటి రాకేష్, కాలే అభినయ్, తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వంపై కావాలని బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారు.

- మీరు పార్టీ మారితే అభివృద్ధి కోసం - ఇతరులు మారితే స్వార్థం కోసం.
- బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఇబ్బంది పడ్డ రైతులను చూసి కనీసం నోరు మెదపని మాజీ ఎమ్మెల్యే సండ్ర.
- సండ్ర చేసిన ఆరోపణలు తిప్పికొట్టిన సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్.



సీ కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునిర్.స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం నాడు సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ ఆధ్వర్యంలో మొన్న బి ఆర్ఎస్ ప్రభుత్వం రైతు రుణమాఫీ పై నిరసన కార్యక్రమం లో మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ప్రభుత్వంపై చేసిన తప్పుడు ఆరోపణలకు తిప్పికొడుతూ విలేకరుల సమావేశం ను నిర్వహించినారు.
ఈ ప్రెస్ మీట్ లో ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతు రుణమాఫీ పై రాష్ట్ర బి ఆర్ఎస్ పార్టీ , సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర చేసిన ఆరోపణలు తిప్పికొడుతూ ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 8 నెలలు లోపే 2 లక్షలు రుణమాఫీ ని మూడు విడతులుగా అందించటం జరిగింది అని తెలంగాణ రాష్ట్ర%శీ% లో రుణమాఫీ ప్రక్రియ నడుస్తుంది అని ఇంకా ఎవరికైయిన రుణమాఫీ అందలేదో పూర్తి స్థాయిలో అధికారుల ద్వారా వివరాలు సేకరించి అర్హులైన రైతు సోదరులు అందరికీ రుణమాఫీ అందించటం జరుగుతుంది అన్నారు.
ఆనాడు బీఆర్ఎస్ ప్రభుత్వం లక్ష రూపాయలు రుణమాఫీ అని చెప్పి 4 విడతులుగా అందించి, పూర్తిస్థాయిలో రుణమాఫీ చెయ్యకపోవటమే కాక, ఆనాడు రైతులు వడ్డీలు కట్టుకోలేక ఇబ్బంది పడ్డ రైతులను చూసి కనీసం నోరు మెదపని మాజీ ఎమ్మెల్యే సండ్ర ఈరోజు రైతుల లో కాంగ్రెస్ ప్రభుత్వం పై వచ్చిన మంచి గుర్తింపును చూడలేక అక్కసుతో ప్రభుత్వంపై కావాలని బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారు అని బి ఆర్ఎస్ ప్రభుత్వంలో రుణమాఫీ జరిగిందా,కాంగ్రెస్ ప్రభుత్వంలో 2 లక్షలు రుణమాఫీ జరిగిందా అని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి సండ్ర ను ప్రశ్నించారు.
ఖమ్మం జిల్లా మంత్రులపై చేసిన రాజకీయ అనుచిత వ్యాఖ్యలను తిప్పి కొట్టారు, సిపిఎం పార్టీ నుండి రాజకీయ లబ్ధి కోసం టీటీడీ పార్టీ లోకి మారింది మీరు కాదా ముందు అని ప్రశ్నించారు,మీరు మారితే అభివృద్ధి కోసం ఇతరులు మారితే స్వార్థం కోసం , గత ఎన్నికల్లో మీ గెలుపు కోసం నారా చంద్రబాబునాయుడు తో ప్రచారం చేయించుకుని గెలవగానే వారిని, టిడిపి పార్టీని నమ్మించి మోసం చేసి పార్టీ మారిన మీరు ఇతరులపై నిందల, తెలంగాణ రాష్ట్రంలో టిడిపి పార్టీని విలీనం చేసి పార్టీ మనుగడిని దెబ్బ కొట్టిన మీరు విలువల గురించి మాట్లాడే నైతిక హక్కు కూడా లేదు,సత్తుపల్లి నియోజకవర్గంలో మా కుటుంబం అప్పుడు, ఇప్పుడు, ఎప్పుడు ప్రజాసేవ చేస్తూనే ఉంటుంది,మీది దోపిడి రాజకీయం, మాది ప్రజా రాజకీయం,తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంపై నిందల మోపటం మానుకో ఎవరు ఎన్ని అపోహాలు సృష్టించిన రుణమాఫీ లబ్ధిదారులకు అంది తీరుతాయి.

**కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఇచ్చిన హామీ పథకాలు అమలై తీరుతాయి .**

సత్తుపల్లి నియోజకవర్గంలో మీ పాలనలో నిరుపేదలకు కేవలం 1017 ఇల్లు మాత్రమే ఇచ్చారు ఇచ్చిన ఇంటిలో కనీసం ఉండలేని పరిస్థితి రోడ్లు,డ్రైనేజీలు లేకపోగా , స్లాబ్ నుంచి నీరు కారటం ఇది మీరు ఇచ్చిన డబల్ బెడ్ రూమ్ ఇల్లు మీ హ్యాట్రిక్ పాలన ల్లో అభివృద్ధి శూన్యం అని మాజీ ఎమ్మెల్యేని సూటిగా ప్రశ్నించిన సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ .
ఈ కార్యక్రమం లో సత్తుపల్లి, వేంసూరు మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్, వైస్ చైర్మన్ వెంకటప్పారెడ్డి,సత్తుపల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ తోట సుజాల రాణి, పట్టణ కౌన్సిలర్స్ కంటే నాగలక్ష్మి, నాగుల్ మీరా, దూదిపాల రాంబాబు, గ్రాండ్ మౌలాలి, సీనియర్ నాయకులు చల్లగుల్ల నరసింహారావు, గాదె చెన్నారావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వినుకొండ కృష్ణ, చిలుకుర్తి జగన్ , ఎన్ ఎస్ యు ఐ సత్తుపల్లి నియోజకవర్గం అధ్యక్షులు సందీప్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు..

## సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల ప్రావిడెంట్ ఫండ్ పాస్ బుక్ అందజేతలో జాప్యం ఏల?

**ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో కమిషనర్ కనకమ్మకు వినతి పత్రం అందజేసిన కాంట్రాక్ట్ కార్మికులు.**



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 23,సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సి ఎం పి ఎఫ్ పాస్ బుక్ లు అందజేత లో జాప్యం ఎందుకని సత్వరమే 2024 మార్చి 31వ తేదీ వరకు మూడు సంవత్సరాల కు సంబంధించిన సంబంధిత కాంట్రాక్ట్ కార్మికుల పిఎఫ్ జమ వివరాలు తెలియజేయాలని కోరుతూ ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో శుక్రవారం పివి కాలనీ కమ్యూనిటీ హాల్ లో జరిగిన సింగరేణి కార్మికుల పెన్షన్ అదాలత్ కార్యక్రమానికి విచ్చేసిన అతిథులు కొత్తగూడెం రీజియన్ సీఎం పి ఎఫ్ కమిషనర్ ఎం కనకమ్మకి, ఏరియా జిఎం దుర్గం రామచందర్ కి ఏరియా అధికార ప్రతినిధి ఎస్ రమేష్, పిఎఫ్ అధికారి చిరంజీవి, ఏరియా గుర్తింపు సంఘం నాయకులు వై రాంగోపాల్ , ప్రాతినిధ్య సంఘం నాయకులకు వి కృష్ణంరాజు ల సమక్షంలో అదాలత్ వేదికపైనే వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ మణుగూరు ఏరియా అధ్యక్షులు అంగోత్ మంగీలాల్ మాట్లాడారు 2024 మార్చి 31 వరకు మూడు సంవత్సరాల కాంట్రాక్ట్ కార్మికుల పిఎఫ్ జమ వివరాలు అందజేత లో జాప్యం జరుగుతోందని వీలైనంత త్వరగా ఇచ్చే విధంగా తగు చర్యలు చేపట్టాలని కోరారు. దీంతోపాటు చనిపోయిన లేదా అనివార్య కారణాల వలన పని మానివేసిన కాంట్రాక్ట్ కార్మికులకు సంబంధించి పిఎఫ్ వాపస్ (రిటర్న్) త్వరగా పరిష్కారం అయ్యేలా చూడాలని, కొత్తగా పనిలో చేరిన వారికి ఐడి తో పాటు పిఎఫ్ నెంబర్ లు కూడా వెంటనే ఇవ్వాలని, మాజీ కాంటాక్ట్ కార్మికులకు డిపెండెంట్ లకు పెన్షన్ సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్.కె ఇమామ్ బీ, భాషా నాయక్, యోహాన్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## స్వామి రామానంద తీర్థ సంస్థలో ఉచిత శిక్షణతో పాటు ఉపాధి అవకాశాలు

- పి ఎస్ ఎస్ ఆర్ లక్ష్మీ డైరెక్టర్

సి కే న్యూస్ (సంపత్) ఆగస్ట్ 23:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ ఆద్వర్యంలో స్వామి రామానంద తీర్థ సంస్థలో గ్రామీణ నిరుద్యోగ యువతీ యువకులకు ఉచిత శిక్షణతో పాటు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని సంస్థ డైరెక్టర్ పి ఎస్ ఎస్ ఆర్ లక్ష్మీ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా "దీన్ దయాల్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్య యోజన" పథకం ను గ్రామీణ ప్రాంతాల్లోని నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.బేసిక్ కంప్యూటర్స్ (డాటా ఎంట్రీ ఆపరేటర్) కోర్సును 3 నెలల పాటు ఉచిత శిక్షణ,వసతి మరియు భోజనం ఉచితంగా అందించి, శిక్షణ అనంతరం ఉద్యోగ అవకాశాలను కల్పిస్తామన్నారు.ఇంటర్ పాసైన,18-35 సంవత్సరాల లోపు వయస్సు కల్గిన యువతీ యువకులు సెప్టెంబర్ 09-2024 లోపు దరఖాస్తు చేసుకోవాలని ఆమె కోరారు.ఎస్సీ/ ఎస్టీ/ మైనారిటీ అభ్యర్థులకు ప్రాదాన్యత ఉంటుందని ఆమె తెలిపారు. పూర్తి వివరాలకు పోన్ నెంబర్ (1) 9133908000
(2) 9133908111
(3) 9133908222 లను సంప్రదించాలని ఆమె కోరారు

## ఓటరు జాబితా నిర్వహణలో బిఎల్ఓ ల పాత్ర చాలా కీలకమైనది....

- ఆలేరు తహసీల్దార్ మరియు ఆలేరు అసెంబ్లీ అసిస్టెంట్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి పి. శ్రీనివాస్ రెడ్డి



సి కే న్యూస్ (సంపత్) ఆగస్ట్ 23:ఓటరు జాబితా నిర్వహణలో బిఎల్ఓ ల పాత్ర చాలా కీలకమైనదని ఆలేరు తహసీల్దార్ మరియు ఆలేరు అసెంబ్లీ అసిస్టెంట్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి పి. శ్రీనివాస్ రెడ్డి అన్నారు.స్పెషల్ సమ్మరి రివిజన్ 2025 లో భాగంగా శుక్రవారం ఆలేరు తహసీల్దార్ కార్యాలయంలో జరిగిన బూత్ లెవెల్ ఆఫీసర్ల మరియు సూపరువైజర్ల శిక్షణ కార్యక్రమం లో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఓటర్ల జాబితా తయారీలో మరియు నిర్వహణలో బిఎల్వోలు తగుజాగ్రతలు పాటించాలని అన్నారు. స్వేచ్ఛా మరియు నిష్పక్షపాత ఎన్నికల కోసం ఖచ్చితమైన, తప్పులు లేని ఓటర్ల జాబితా చాలా ముఖ్యమైనది అన్నారు.మహిళలు, యువకులు, దివ్యాంగులు ట్రాన్స్ జెండర్ మరియు సమాజంలోని అక్కడికి వర్గాలకు చెందిన అర్హులైన పౌరులను అన్ని వర్గాలను ఓటరుగా బిఎల్వోలు చేర్చాలన్నారు.18 సంవత్సరాలు నిండిన పౌరులు ఈ సంవత్సరం అక్టోబర్ 1 లోపు కొత్త ఓటు నమోదు చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎన్నికల శిక్షణ అధికారులు దూడల వెంకటేష్, బద్దం సంజీవ రెడ్డి, ఎం తిరుపతిరెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ అశోక్, ఆర్ ఐ పూర్ణచందర్, రాంప్రసాద్, సూపర్వైజర్లు స్వామి, శ్రీకాంత్ మండలంలోని బిఎల్వో తదితరులు పాల్గొన్నారు.

# సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాలలో ఇంజనీరింగ్ మొదటి సంవత్సరం తరగతులు ప్రారంభం .






**సీ కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునీర్.**

స్థానిక సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం ఎంసెట్-2024 కౌన్సిలింగ్,మేనేజ్ మెంట్ ద్వారా అడ్మిషన్స్ పొందిన విద్యార్థినీ,విద్యార్థులకు మొదటి సంవత్సరం తరగతులు ప్రారంభం అయ్యాయి. ఈ సందర్భముగా ఈ సంవత్సరం నుంచి నూతనంగా ప్రవేశ పెట్టిన హెటిరో ఇన్స్టిట్యూట్ అఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ బి ఫార్మసీ కళాశాలకు నూతన భవనములకు శంఖుస్థాపన , నైపుణ్య స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ప్రారంభోత్సవం చేసారు. ఈ ఓరియెంటేషన్ డే ప్రోగ్రాం %d% గ్రాడ్యుయేషన్ డే కళాశాల ఓపెన్ ఆడిటోరియంలో ప్రముఖ పారిశ్రామికవేత్త, విద్యాధికులు, హెటిరో ఫార్మాస్యూటికల్ కంపెనీ అధినేత, రాజ్యసభసభ్యులు , సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ బండి.పార్థసారథిరెడ్డి అధ్యక్షతన స్వాగతోపన్యాసం చేస్తూ నిర్వహించారు.

ఈ ఓరియెంటేషన్ డే ప్రోగ్రాం %d% గ్రాడ్యుయేషన్ డేకి ముఖ్య అతిథిగా హాజరు అయిన ప్రొఫెసర్ డాక్టర్ యం.అంజిరెడ్డి వైస్ ఛాన్సలర్ ఎంఎన్ఆర్ యూనివర్సిటీ, ఎక్స్ అఫీషియో మెంబర్ హైదరాబాద్ మాట్లాడుతూ జ్ఞానంతో మిమ్మల్ని మీరు ఆయుధం చేసుకోండి.ఇదే రేపు మీకు గొప్పబలం అవుతుంది.విద్య అనేది నేర్చుకోవడం. విద్య అధ్యాపకుల పర్యవేక్షణలో జరుగుతుంది.మీ కళాశాల వారు నాణ్యమైన విద్యను అందిస్తున్నట్లు తెలియజేయడానికి నాకు ఎంతో ఆనందంగా వుంది. నాణ్యమైన మౌలిక సదుపాయాలు, విద్యావనరులు కల్పనలో మీ కళాశాల వారు తమ శక్తివంచన లేకుండా కృషి చేస్తారని శక్తిసామర్థ్యాలు, తెలివితేటలు, మేధాసంపత్తి వున్న విద్యార్థులను విద్యాలయ సమయంలో సిద్ధాంతపరమైన మరియు ఆచరణాత్మక అంశాల యొక్క వ్యూహాత్మక బోధన ద్వారా విజయవంతమైన విద్యార్థులుగా చేస్తామని ఈ కళాశాల నుండి మీ గ్రాడ్యుయేషన్ పూర్తిచేయడం ఖచ్చితంగా ఒక అద్భుతమైన మైలురాయిగా ఉంటుందని చెప్పారు.ప్రముఖ పారిశ్రామికవేత్త,విద్యాధికులు,హెటిరో ఫార్మాస్యూటికల్ కంపెనీ అధినేత, రాజ్యసభసభ్యులు ,సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ డాక్టర్: బండి.పార్థసారథిరెడ్డి విద్యార్థినీ,విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ తమ కళాశాలలో చదివిన అనేక మంది విద్యార్థులు భారతదేశంలోనూ,విదేశాలలోనూ అనేక ప్రఖ్యాత సంస్థలలో ఉన్నతస్థానాలలో వున్నారని తెలియజేయటం చాలా అనందంగా ఉంది. వారు అనేక అంశాలలో విజయవంతమయ్యారు. ప్రస్తుత విద్యార్థులందరూ విజయం సాధించి అదే ఉన్నత శిఖరానికి కూడా చేరుతారని నేను చాలా ఖచ్చితంగా అనుకుంటున్నాను. మా సాయిస్ఫూర్తి క్యాంపస్ ప్రతి విద్యార్థికి అపరిమితమైన అవకాశాన్ని అందిస్తుందని నేను పూర్తి విశ్వాసంతో చెప్పగలను. ప్రతిభను గుర్తించడం మరియు ప్రశంసించడం కోసం మాకళాశాల ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకుంటుందని చెప్పారు.మీ జీవితంలో అత్యంత ఉత్తేజకరమైన సంవత్సరాలుగా ఈనాలుగు సంవత్సరాలు వుండాలని కోరుతున్నాను.సంతోషంగా ,విద్యాపరంగా నెరవేరిన ప్రమాణాలను కళాశాలలో అత్యుత్తమ ప్రతిభను కోరుకుంటున్నాను.మీ కోసం ఇది ఒక చిరస్మరణీయ కార్యక్రమంగా నమ్ముతున్నాను అని అన్నారు.

# స్వచ్ఛంద సంస్థల సేవలను సద్వినియోగం చేసుకోవాలి

సామాజిక కార్యకర్త కేతావత్ చిరంజీవి




**సి కే న్యూస్ (సంపత్) ఆగస్ట్ 23:**స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, దాతలు అందించే ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సామాజిక కార్యకర్త కేతావత్ చిరంజీవి అన్నారు.శుక్రవారం ఆయన

భువనగిరి మండల పరిదిలోని ఆకుతోటబావితండా గ్రామంలో ఇటీవల మరణించిన కేతావత్ మంగ్త నాయక్ కుటుంబాన్ని పరామర్శించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.అనంతరం "కస్తూరి ఫౌండేషన్ చైర్మన్ శ్రీ చరణ్" అందించిన అయిదు వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని మృతిని భార్య కేతావత్ రాములమ్మ కు అందించారు.ఈ కార్యక్రమంలో కేతావత్ మురళి,కేతావత్ రాజు నాయక్,దరావత్ పాండు,ముడావత్ శ్రీనివాస్, కేతవత్ మహేందర్, కేతావత్ సుధాకర్,కేతావత్ నరేందర్,కేతావత్ భాషా నాయక్, మురళి, సురేష్,భాస్కర్, శివ, కృష్ణ,రవి,సుధాకర్,నాగి శ్రీనివాస్,వ కేతావత్ పూల్ సింగ్, బీలు,కృష్ణ, రమేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ అంతరిక్ష దినోత్సవం సెలబ్రేషన్ కరీంనగర్ . పాఠశాలలో లో



**సి కె న్యూస్ చేగుంట ఆగస్టు 24 రిపోటర్ ( కొండి శ్రీనివాస్ )**

మెదక్ జిల్లా చేగుంట మండల్ కరీంనగర్ గ్రామంలోని హైస్కూల్ లో శుక్రవారం 23 .08.2024నాడు నేషనల్ స్పేస్ డేనిర్వహించారు విద్యార్థులు ఈ యొక్క స్పేస్ డే సెలబ్రేషన్ లో పాల్గొని వివిధ ఆకారాలతో ఆకట్టుకున్నారు .విద్యార్థులను. ఉపాధ్యాయులు ప్రోత్సహిస్తూ అటు చదువులో ఇటు స్పేస్ డే లో వారికి సాయ సహకారాలు అందిస్తూ ఒక ఫ్రెండ్స్ లా పిల్లలతో కలిసి మెలిసి ఉంటూ వారిని ముందుకు నడిపిస్తున్నారు మరియు పిల్లలు మాట్లాడుతూ మా పాఠశాల ఉపాధ్యాయులు మాకు ఎంతగానో మమ్ములను అటు విద్యలో ఇలా స్పేస్ స్పెషల్ డే లో సహకారాలు అందిస్తున్నందుకు వారికి కృతజ్ఞతలు అలానే కరీంనగర్ పాఠశాలను మెదక్ జిల్లాలో మొదటి స్థాయిలో ఉండాలని ఆశిస్తూ మా యొక్క ప్రధానోపాధ్యాయులకు ఉపాధ్యాయురాలకు కృతజ్ఞతలు తెలుపుతునము .

# అర్హులైన వారికి కొత్త రేషన్ కార్డు మంజూరు చేయాలి



**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి ,ఆగష్టు 23,**

సేవాలాల్ సేన టేకులపల్లి మండల జనరల్ సెక్రెటరీ బానోత్ లక్పతి నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పడి తొమ్మిది నెలలు గడుస్తున్నా ఇంకా రేషన్ కార్డుల ఊసే లేదు.గత ప్రభుత్వంలో కేసీఆర్ చేసిన తప్పులనే రేవంత్ సర్కార్ కూడా అదే తరహాలో ఇదిగో ఇస్తాం అదిగో ఇస్తాం అంటూ కాలయాపన చేస్తున్నారు తప్ప అర్హులైన వారికి రేషన్ కార్డు ఇవ్వడానికి మొండిచేయి చూపిస్తున్నారు.రాష్ట్ర ప్రజలకు కొత్త ప్రభుత్వంలో అయిన త్వరగా రేషన్ కార్డులు అందుతాయి అని ఎదురుచూస్తున్న వారికి మళ్ళీ అదే గోస తప్పడం లేదు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ప్రజలకు త్వరగా కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయాలని అలాగే పాత రేషన్ కార్డులో మార్పులు చేర్పులు చేయాలని టేకులపల్లి మండల జనరల్ సెక్రటరీ లక్పతి నాయక్ ప్రభుత్వాన్ని కోరడం జరిగినది.

# గత పది సంవత్సరాల్లో లక్ష రూపాయలు రుణమాఫీ చేయలేని BRS...

- రెండు లక్షల రుణమాఫీ చేస్తున్న ఇందిరమ్మ ప్రభుత్వం పై విమర్శలు చేయడం సిగ్గుచేటు..
- %దీ=ూ% పార్టీపై ధ్వజమెత్తిన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు..
- ఖమ్మం జిల్లా లోని బిఆర్ఎస్ నాయకులు ధర్నా చేయడం విడ్డూరంగా ఉంది..



**సి కె న్యూస్:**లక్ష రూపాయలు రుణమాఫీ చేస్తాము అని చెప్పిన గత ప్రభుత్వం 10 సంవత్సరాలు అయినా రుణమాఫీ చేయలేక చేతులెత్తేసిన మీరు రైతుల ఆగ్రహానికి గురి అయిన మీరు ఈ రోజు తగుదునమ్మాని ధర్నాలు చేసినంతమాత్రాన రైతులు నమ్మటానికి సిద్ధంగా లేరు అని గుర్తించాలి. ఇలాంటి కార్యక్రమాలు మీరు చేసినట్లయితే రుణమాఫీ అయిన రైతులు మీ ఇళ్లను ముట్టడించటానికి సిద్ధంగా ఉన్నారు. గత మీ ప్రభుత్వం లో రైతులందరికీ లక్ష రూపాయలు రుణమాఫీ చేసి ఉంటే ఇన్ని వేల కోట్ల రూపాయల బ్యాంకుల్లో రైతులు బకాయిలు ఉండే వారు కాదు కదా.మీరు లక్ష వరకు రుణమాఫీ చేస్తాము అని చెప్పి మీరు రైతులందరికీ బ్యాంకు ల్లో లక్ష రూపాయలు జమ చేశారా ? కానీ ఇందిరమ్మ రాజ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వములో డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి 2 లక్షల రూపాయలు రుణమాఫీ చేస్తాము అని చెప్పిన నెల గడవక ముందే 31 వేల కోట్లకు గాను 18 వేల కోట్లు బ్యాంకు లలో జమ చేసినారు.ఇంకా రుణమాఫీ ప్రక్రియ కొనసాగుతుంద. మాట ఇచ్చిన ప్రకారం అర్హత ఉన్న ప్రతి రైతుకు 2 లక్షలు రుణమాఫీ జరుగుతుంది రైతులు ఎవరు అధైర్య పడవద్దు బిఆర్ఎస్ మాయ మాటలకు మోసపోవద్దు

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఇప్పటి వరకు 1,73,329 మంది రైతులకు రుణమాఫీ జరిగింది 1183 కోట్లు ఈ జిల్లాలో జమ చేయడం జరిగింది.ఇంకా సుమారుగా 10 వేల మంది రైతులు వారికి రుణమాఫీ కాలేదు అని ప్రభుత్వానికి తెలియజేయడం జరిగింది మిగిలిన అర్హులు అయినా రైతుల దగ్గరికీ వ్యవసాయ అధికారులు వెళ్ళి ప్రతి రైతును కలిసి వివరాలు సేకరించి ప్రభుత్వానికి నివేదిక ఇచ్చిన వెంటనే రుణమాఫీ చేయడం జరుగుతుంది. రుణమాఫీ అయినా రైతులకు వెంటనే కొత్త రుణాలు ఇవ్వాలని అన్ని బ్యాంకు లను ప్రభుత్వం ఆదేశించడం జరిగింది.బ్యాంకులలో పని వత్తిడి కారణంగా ఈ ప్రక్రియ ఆలస్యంగా జరుగుతుంది. వ్యవసాయ సిజన్ మొదలు అయింది కనుక బ్యాంక్ వారు వెంటనే రుణాలు మంజూరు చేయాలి అని కోరుతున్నాము.

కొంత మంది రైతుల కోసం ప్రాణ త్యాగం చేస్తాము అని పెద్ద పెద్ద మాటలు మాట్లాడుతున్నారు గత ప్రభుత్వంలో రుణమాఫీ కానప్పుడు %దీ=ూ% నాయకులు ఏందుకు మాట్లాడలేదో తెలపాలి...

# సొంత నిధులతో మొగిలి పాక గ్రామ ప్రజలకు వాటర్ క్యాన్లు పంపిణీ.

**సికే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఆగస్టు 23.**



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని మొగిలిపాక గ్రామంలో ఈరోజు కీర్తిశేషులు ముద్దసాని శైలేష్ రెడ్డివారి జ్ఞాపకార్థం.

వాటర్ క్యాన్లు పంపిణీ కార్యక్రమం కిరణ్ రెడ్డి యువసేన మొగిలిపాక ఆధ్వర్యంలో.

మత్స్యగిరి గుట్ట మాజీ చైర్మన్ ముద్ద సాని కిరణ్ రెడ్డి వాటర్ క్యాన్లను గ్రామ ప్రజలకు సొంత నిధులతో అందజేసినారు..

ముద్దసాని కిరణ్ రెడ్డి మాట్లాడుతూ త్వరలో ఆంజనేయస్వామి గుడి దగ్గర .ఇంతకుముందు మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి ఇచ్చిన వాటర్ ఫిల్టర్ను రిపేర్ చేయించి.

గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా మంచినీళ్లు ఏర్పాటు చేస్తామని మాట్లాడినారు.

ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ జక్కుల శంకరయ్య. గ్రామ శాఖ అధ్యక్షులు భీమనబోయిన బుచ్చయ్య .మాజీ ఉపసర్పంచ్ వెలుసోజు విష్ణు చారి .పిఎసిఎస్ వైస్ చైర్మన్ అరూరు బుచ్చయ్య. మాజీ ఎంపీటీసీ రమేష్. ఐదో వార్డు సభ్యులు జడిగే సత్యరాములు. మరియు కిరణ్ రెడ్డి యువసేన కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా స్పైసి అరేబియన్ మండి సంతోష్ నగర్ లో ప్రారంభించారు







**సీకే న్యూస్ ప్రతినిధి (రాజ్ కుమార్), ఆగస్టు ,23**

యాకత్పుర నియోజకవర్గం సంతోష్ నగర్ డివిజన్ పరిధిలోను ఎస్పిఆర్ ఎలైట్ శ్రీనివాస హాస్పిటల్ ఎదురుగా స్పైసీ అరేబియన్ మండి స్పైసి ప్రారంభించారు. ఈ యొక్క ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక ఎమ్మెల్యే మెహరాజ్ హుస్సేన్ సాబ్, ముజాఫర్ హుస్సేన్ సంతోష్ నగర్ కార్పొరేటర్ ,యాకుత్పురా నియోజకవర్గం ఇంచార్జ్ యశర్ అర్ఫత్ సాబ్ తదితరులు పాల్గొన్నారు.

# వశిష్ట రెసిడెన్సీని ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ పొదెం వీరయ్య.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 23,**

శుక్రవారం భద్రాచలం పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయానికి సమీపంలో నూతనంగా నిర్మించబడ్డ వశిష్ట రెసిడెన్సి ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ పొదెం వీరయ్య హాజరైనారు.ఈ సందర్భంగా రెసిడెన్సీ లో అత్యాధునిక సదుపాయాలతో నిర్మించబడ్డ పలు విభాగాలను రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా భద్రాచల రామాలయ పరిసర ప్రాంతంలో రామ భక్తులకు అందుబాటులో సకల సౌకర్యాలతో వశిష్ట రెసిడెన్సీని నిర్మించిన నిర్వాహకుడు నాళ్ళ సాయి చందుని ప్రత్యేకంగా అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో భద్రాచలం ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ సూపర్డెంట్ రామకృష్ణ, పట్టణ సీఐ సంజీవరావు, ట్రాఫిక్ ఎస్ఐ మధు ప్రసాద్ మరియు పట్టణ ప్రముఖులు చారుగుల్ల శ్రీనివాస్, కంభంపాటి సురేష్,మండల కాంగ్రెస్ అధ్య క్షులు పరిమి శ్రీనివాస్, అడబాల వెంకటేశ్వరరావు, యశోద నగేష్, తమ్మళ్ల వెంకటేశ్వరరావు, సుబ్బారావు,వరుణ్, చిన్న యేసు తోపాటు పలువురు వ్యాపారవేత్తలు తదితరులు పాల్గొన్నారు.

# యాదాద్రి ఆలయం ఈవోకు విహెచ్పి ఆధ్వర్యంలో వనతి

**యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట సీకే న్యూస్ ఆగస్టు 23**



యాదాద్రి దేవాలయం ప్రతిష్టను కాపాడుతూ నాస్తికులుకు. అన్యమతస్తులకి ఉద్యోగంలో చొట్టు లేకుండా చూడాలని విశ్వ హిందూ పరిషత్, బజరంగ్దళ్ ఆధ్వర్యంలో ఆలయ ఈవో భాస్కరరావుకు వినతి పత్రం అందజేశారు. వారు. మాట్లాడుతూ. దేవస్థానంలో వ్యాపార సముదాయాలు హిందువులకు కేటాయించి న దుకాణాలు సబ్ లీజు పేరుతో అన్యమతస్థులు వ్యాపారాలు చేస్తున్నారు. దీనిపై తగిన చర్య తీసుకోవాలని ఈవోను కోరారు.

# 25న గార్లలో విశ్వ సమాజం అవగాహన సదస్సు




**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి ఆగష్టు 23,** విశ్వ సమాజం అవగాహన సదస్సు కరపత్రాన్ని గార్ల మండల కేంద్రంలోని తెలంగాణ అమరవీరుల స్మారక స్థూపం వద్ద శుక్రవారం నాడు విశ్వ సమాజం వ్యవస్థాపకులు విశ్వ జంపాల, గార్ల మండల మెడికల్ నోడల్ ఆఫీసర్ డాక్టర్ రాజకుమార్ జాదవ్, విశ్వ సమాజం నాయకులు వజ్రం నాగేశ్వరరావు, గిన్నారపు మురళి తారక రామారావు, మోకాళ్ళ రామచంద్రు తదితరులు ఆవిష్కరించారు.

అనంతరం డాక్టర్ రాజకుమార్ జాదవ్ మాట్లాడుతూ భూమి, గాలి, నీరు, అగ్ని, ఆకాశాలను విశ్వ సమాజం గుర్తించి జీవ కారకాలుగా నామకరణం చేయడం అభినందనీయమన్నారు. మానవులతో పాటు సకల జీవరాసుల మనుగడలో జీవ కారకాలు అత్యంత ప్రధానమన్నారు. భవిష్యత్ తరాల జీవన సంస్కృతిని ప్రకృతి ఆధారంగా విశ్వ సమాజం నిర్దేశించడం ఖాయమన్నారు.

ఈనెల 25న గార్ల మండల కేంద్రంలోని వర్తక సంఘ భవనంలో నిర్వహించబోయే విశ్వ సమాజం అవగాహన సదస్సును ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు

ఈ కార్యక్రమంలో విశ్వ సమాజం నాయకులు మాచర్ల సుందర్, ఎట్టి రామ్ దొర, కాముని శ్రీనివాస్, సూత్రపు రాజు, అంకెపాక కిరణ్, యాకూబ్ పాషా, పిల్లలమర్రి వీరస్వామి, డాక్టర్ శ్రీనివాస్, పిరాల కట్టయ్య, దూదిపాల ఉమేష్, బాపనపల్లి సుందర్ తదితరులు పాల్గొన్నారు

# ఉపాధ్యాయుల వినతులపై ప్రాతినిధ్యం.- టి పి టి ఎఫ్



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 23,**భద్రాచలం ఇటీవల జరిగిన గిరిజన సంక్షేమ ఉపాధ్యాయుల బదిలీల లో నష్టపోయిన వివిధ కేటగిరీల ఉపాధ్యాయుల వినతుల పై సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ సానుకూలంగా స్పందించినట్లు తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టి పి టి ఎఫ్) జిల్లా అధ్యక్షులు బుటారి రాజు, జిల్లా కార్యదర్శి బానోత్ బాలు, ఉపాధ్యాయ దర్శిని సంపాదక వర్గ సభ్యులు మునిగడప రామాచారి లు తెలిపారు.

అనంతరం ఉపాధ్యాయులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ... పరస్పర బదిలీలను చేస్తామని ప్రాజెక్టు అధికారి హామీ ఇచ్చినట్లు, వెబ్ ఆప్షన్ లు చేయ బడకుండానే బాలికల పాఠశాలలు కేటాయించ బడిన లెఫ్ట్ ఓవర్ 50 సంవత్సరముల లోపు పురుష తెలుగు హిందీ గ్రేడ్ 2 ఉపాధ్యాయుల కు విద్యార్థుల సంఖ్యను బట్టి సీనియారిటీ ని బట్టి ఖాళీలు గల పాఠశాలలను కేటాయించుట కు సమ్మతించినారని, ఆప్షన్ల ప్రకారం పాఠశాలలు కేటాయించ బడని సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుల వెబ్ ఆప్షన్ లను పరిశీలించి తగు న్యాయం చేస్తామని, బాలికల పాఠశాలలలో పనిచేస్తూ 50 సంవత్సరాల లోపు వయస్సు గల పాఠశాల సహాయకుల కు జరిగిన నష్టానికి తగు న్యాయం చేస్తామని ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.

# పురుషోత్తపట్నం, గుండాల జి.పి లోని గ్రామసభల్లో పాల్గొన్న గుండాల ఎంపిటిసి.

**సీ కే న్యూస్ ఎటపాక ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 23,** ఎటపాక మండలం గుండాల గ్రామ సచివాలయ పరిధిలోని గుండాల కాలనీ మరియు పురుషోత్తపట్నం లో జరిగిన గ్రామసభల్లో గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి పాల్గొన్నారు. ఈ సభను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ,మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం ద్వారా జాబ్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి వందరోజుల వేతన ఉపాధి, మరియు పనిచేసిన 15 రోజుల్లోపు వేతనాలు చెల్లింపు,స్త్రీ పురుషులకు సమాన వేతనం, పని కోరిన 15 రోజుల్లో పని పొందే హక్కు, పని కోరిన 15 రోజుల్లోపు పని కల్పించినట్లయితే, పని కోరిన తేదీ నుంచి నిరుద్యోగ భృతి పొందే హక్కు, చేసిన పని కొలతలు ఆధారంగా వేతనాలు చెల్లింపు,పనిచేసే ప్రదేశంలో కూలీలకు గాయాలైనట్లయితే, చికిత్స ఖర్చు ప్రభుత్వం నుంచి రాబట్టుకునే హక్కు ఉంటుందని తెలిపారు.అంతేకాకుండా సీసీ రోడ్లు, సిసి డ్రైన్లు, ఇవి మాత్రమే కాకుండా వ్యవసాయ అనుబంధ పనులు,నీటి సంరక్షణ పనులు,మౌలిక సదుపాయాల కల్పనా పనులు,వ్యక్తిగత లబ్ధినిచ్చే పనులు,వీటన్నింటి మీద కూడా గ్రామ సభలో మాట్లాడటం జరిగింది. ప్రజల నుంచి వచ్చినటువంటి వినతులన్నీటిని కూడా,స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుండాల సర్పంచ్ గుండి సీతాలక్ష్మి, ఉప సర్పంచ్ తోట శశికుమార్ రావి మాధవరావు, చేకూరి వెంకట రమేష్ ,పంచాయతీ సెక్రటరీలు వెంకటేశ్వరరావు, నాగేశ్వరరావు, మరియు సచివాలయ సిబ్బంది ఎన్ఆర్ఈజీఎస్ పద్మ, మరియు స్థానిక వార్డు మెంబర్లు,రాజకీయ నాయకులు,మరియు గ్రామస్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.




# తెలంగాణలో జాతీయ, అంతర్జాతీయ క్రీడల నిర్వహణకు అవకాశం ఇవ్వండి

- స్పోర్ట్స్ యూనివర్సిటీకి ఆర్థిక సహాయం అందజేయండి
- క్రీడా సంస్థల అప్‌గ్రేడేషన్ డీపీఆర్‌లను ఆమోదించండి
- కేంద్ర క్రీడా శాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవీయకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వినతి



**ఢిల్లీ సి కే న్యూస్ :**జాతీయ, అంతర్జాతీయ క్రీడల నిర్వహణకు అవసరమైన మౌలిక వసతులన్నీ తెలంగాణలో ఉన్నాయని, భవిష్యత్తులో ఆసియన్ గేమ్స్, కామన్‌వెల్త్ గేమ్స్ తెలంగాణలో నిర్వహించే అవకాశం ఇప్పించాలని, 2025 జనవరిలో నిర్వహించే ఖేలో ఇండియా యూత్ గేమ్స్ కు వేదికగా హైదరాబాద్‌కు అవకాశం ఇవ్వాలని కేంద్ర క్రీడలు, యువజన వ్యవహారాల శాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవీయకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర పర్యాటక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తో కలిసి ముఖ్యమంత్రి శుక్రవారం సాయంత్రం కేంద్రమంత్రితో సమావేశమయ్యారు.

తెలంగాణ యువతలోని క్రీడా నైపుణ్యాలను వెలికితీసేందుకు స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు కేంద్ర మంత్రి మాండవీయకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. స్పోర్ట్స్ యూనివర్సిటీల్లో అన్ని రకాల క్రీడలకు సంబంధించిన శిక్షణ, పరిశోధనలకు ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు కేంద్ర మంత్రి దృష్టికి ముఖ్యమంత్రి తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలో స్పోర్ట్స్ యూనివర్సిటీకి అవసరమైన ఆర్థిక సహాయం అందజేయాలని కేంద్ర మంత్రి మాండవీయకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

రాష్ట్రంలో క్రీడా మౌలిక వసతుల అభివృద్ధికి ఖేలో ఇండియా పథకం కింద నిధులు విడుదలను పెంచాలని కేంద్ర మంత్రి మాండవీయను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. హైదరాబాద్ గచ్చిబౌలిలోని జీఎంసీ బాలయోగి స్టేడియం, సెంట్రల్ యూనివర్సిటీలోని (%ఖశీఎ%) షూటింగ్ రేంజ్, ఎల్ బీ స్టేడియం, హకీంపేటలోని స్పోర్ట్స్ స్కూల్, సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలలో మౌలిక వసతుల అభివృద్ధికి తాము ఇప్పటికే పంపించిన డీపీఆర్‌లను ఆమోదించాలని కేంద్ర మంత్రికి ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు.

# టీసీసీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా కిరణ్ కుమార్ ఎన్నిక..



**పదో వార్షికోత్సవంలో ఎంపిక చేసిన వ్యవస్థాపక అధ్యక్షులు బిషప్ సుదర్శనం..**

**తల్లాడ ఆగష్టు 23 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్ :**తెలంగాణ క్రిస్టియన్ కౌన్సిల్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా మానుకొండ కిరణ్ కుమార్ ను ఎన్నుకున్నారు. ఖమ్మం జిల్లా పెనుబల్లి మండలం తాళ్లపెంటలో జరిగిన టిసిసి 10వ వార్షికోత్సవంలో నూతన వర్కింగ్ ప్రెసిడెంట్ ను నియమించారు. ఈ మేరకు టిసిసి వ్యవస్థాపక అధ్యక్షులు బిషప్ ఎం. దేవిడ్ సుదర్శనం ఆయనను ఎంపిక చేస్తూ సభలో ఏకగ్రీవంగా తీర్మానం చేసి అధికారికంగా ప్రకటించారు. కిరణ్ కుమార్ ఇప్పటివరకు టిసిసి కమిటీలో మెంబర్ గా చురుకైన పాత్ర పోషించారు. ఈ నేపథ్యంలో ఉత్సాహవంతుడు, యువకుడు, అన్ని విషయాలపై అవగాహన, సమర్థత కలిగి ఉండటంతో రాష్ట్ర వర్కింగ్ బాధ్యతలను అప్పగించారు. ఈ సందర్భంగా కిరణ్ కుమార్ మాట్లాడుతూ నాకు అప్పగించిన బాధ్యతను శక్తి వంచన లేకుండా అహర్నిశలు సంఘం బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. సంఘంలో పాస్టర్ల సమస్యలు పరిష్కారానికి, ప్రభుత్వం నుండి రావలసిన సౌకర్యాలను తీసుకొచ్చేందుకు పాటు పడతానని వెల్లడించారు. వర్కింగ్ ప్రెసిడెంట్ గా తనను ఎంపిక చేసినందుకు ప్రతి ఒక్కరికి ఆయన పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

# సబ్ కే సాత్.. సబ్ వికాస్ విధానాన్ని మార్చుకున్న బిజెపి

**-'మాతో ఎవరుంటే.. మేము వారితో ఉంటా" మంటున్న మోదీ**
**-మీడియా సమావేశంలో సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ**

"మహిళలకు న్యాయం చేస్తాం.. సబ్ కే సాత్.. సబ్ వికాస్ అని ప్రకటించిన కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ఇప్పుడు తమ నినాదాన్ని మార్చుకుని 'మాతో ఎవరుంటే.. మేము వారితో ఉంటాం..అని కొత్త విధానాన్ని బిజెపి అమలు చేస్తున్నదని సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ అన్నారు. అందులో భాగంగానే బిజెపి వ్యతిరేక పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాలను లక్ష్యంగా చేసుకుని గవర్నర్లతో పరిపాలిస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం చేత నామినేట్ చేయబడిన గవర్నర్ ప్రజల చేత ఎన్నుకోబడిన కర్నాటక ముఖ్యమంత్రిని ప్రాసిక్యూట్ చేసేందుకు అనుమతించడం అందుకు నిదర్శనమని విమర్శించారు. మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న ఈ విధానం రాజ్యాంగానికి, ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధమన్నారు. హన్మకొండలో జరుగుతున్న సిపిఐ తెలంగాణ రాష్ట్ర సమితి నిర్మాణ సమావేశాల సందర్భంగా శుక్రవారం హరిత హొటల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సిపిఐ జాతీయ కార్యదర్శి, మాజీ ఎంపి సయ్యద్ అజీజ్ పాషా, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి , ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, కార్యదర్శివర్గ సభ్యులు పల్లా వెంకట్ రెడ్డి, తక్కెళ్లపల్లి శ్రీనివాస్,పశ్యపద్మ, కలవేణ శంకర్, ఎం.బాలనరసింహా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి. విజయ సారథి, హన్మకొండ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతిలతో కలిసి డాక్టర్ నారాయణ మాట్లాడారు. కలకత్తాలో వైద్యురాలిపై అత్యాచారం, హత్య సంఘటనను సుప్రీంకోర్టు సుమోటోగా తీసుకోవడాన్ని డాక్టర్ నారాయణ స్వాగతించారు. ఈ సంఘటన వైద్యురాలి హత్యకు పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ దోషిగా నైతిక బాధ్యత వహించాలని ఆయన డిమాండ్ చేశారు. సంఘటన జరిగిన వెంటనే వైద్య కళాశాల ప్రిన్సిపల్ అక్కడి నుంచి పారిపోయారని, మూడు రోజుల్లోనే అతనిని మరో చోట ప్రభుత్వం నియమించిందని, సంఘటన వెనుక ప్రభుత్వం పాత్ర లేకుంటే ఇదంతా ఎలా సాధ్యమని ఆయన ప్రశ్నించారు. బిజెపి అనుకూల ప్రభుత్వాలు ఉన్న బిహార్, మహారాష్ట్రలలో ఏమి జరిగినా పట్టించుకోకపోవడం, మహిళలు, పిల్లలపై అత్యాచారాలు జరిగినా కేంద్ర ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమన్నారు. మోదీ ఊపిరి అదానీ చేతిలో ఉందని, బంగ్లాదేశ్ అదానీ జోలికి వస్తే షేక్ హసీనా ప్రధాని పదవి ఊడిపోయినట్లే భారత్ లో కూడా అదానీకి ఏమైనా అయితే మోదీ పదవి ఊడిపోతుందని, ఆ కారణంగానే అదానీని మోదీ ఉక్కు కవచాలతో కాపాడుతున్నారని నారాయణ అన్నారు. ప్రధాని మోదీ రాజ్యాంగబద్ధమైన వ్యవస్థలను ధ్వసం చేస్తున్నారని, ఇటీవల తనకు ఎయిర్ పోర్ట్ లో కలిసిన ఒక ఆర్ ఎస్ఎస్ ప్రతినిధితో ప్రస్తావించగా "మా ఆర్ఎస్ఎస్ వ్యవస్థనే మోదీ ధ్వంసం చేస్తున్నారని, ఆయనకు ఈ రాజ్యాంగ వ్యవస్థలు ఒక లెక్కా" అని వ్యాఖ్యానించారని నారాయణ వివరించారు. బిజెపి, ఆర్ఎస్ఎస్ అంతర్గత సంక్షోభం నుంచి బయటపడేందుకు చంద్రబాబును మోదీ రంగంలోకి దింపినా ఫలితం లేకుండా పోయిందని, చ్రందబాబు కూడా ఏమీ చేయలేనని చేతులెత్తేశారని, అయినా ఈ పరిస్థితుల్లో కూడా మోదీ ఒక నియంత మాదిరిగా దేశ ప్రజలపై యుద్ధం ప్రకటిస్తున్నారన్నారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును సిపిఐ స్వాగతిస్తున్నదని, అయితే వర్గీకరణకు, క్రిమిలేయర్ సంబంధం లేదని, కోర్టులో విచారణ సందర్భంగా తాము ఈ విషయాన్ని తెలియజేస్తామన్నారు. చంద్రబాబు, నితీష్ కుమార్ లపై ఆధారపడిన మోదీ ప్రభుత్వం చంద్రబాబు కోరిన అమరావతికి నిధులు, పోలవరం ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇస్తామంటున్నా, ఆ రెండు రాష్ట్రాలకు ప్రత్యేక హోదా ఇవ్వలేదని, చంద్రబాబు, నితీష్ ఆ బానిస బతుకు ఎందుకని ఆయన ప్రశ్నించారు. "తెలంగాణాలో ప్రజల సమస్యల నుంచి దృష్టి మళ్లించేందుకే బిజెపిలో బిఆర్ఎస్ విలీనమౌతుందని రేవంత్ చెబుతుండగా,



రేవంత్ బిజెపిలో చేరుతారని బిఆర్ఎస్ నేతలు అంటున్నారని, రెండు పార్టీలు కలిసి రాజకీయ క్రీడ ఆడుతున్నారని, ఇది కాదు ప్రజలకు కావాల్సింది అని, అభివృద్ధి, సంక్షేమ చర్యలు కావాలని నారాయణ అన్నారు. అభివృద్ధి విషయంలో సిఎం రేవంత్ వాగాడంబరం ఎక్కువైతే నష్టం జరుగుతుందని, పరిపాలన సరిగ్గా చేసుకోవాలని ఆయన హితువు పలికారు.

**వైద్యరంగానికి కేవలం 1.35 శాతం ఖర్చు చేయడం సిగ్గుచేటు**
**సీపీఐ జాతీయ కార్యదర్శి అజీజ్ పాషా**

ఇంత పెద్ద దేశంలో బడ్జెట్ లో వైద్య రంగానికి కేవలం 1.35 శాతం ఖర్చు చేయడం సిగ్గుచేటని, ఇది వైద్య రంగంపై ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని తెలియజేస్తుందని సీపీఐ జాతీయ కార్యదర్శి, మాజీ ఎంపీ సయ్యద్ అజీజ్ విమర్శించారు. ప్రభుత్వ వైద్య రంగంలో తగిన సదుపాయాలు లేకపోవడంతో కోట్లాది మంది ప్రజలు తీవ్రమైన ఆర్థిక భారాన్ని మోయాల్సి వస్తుందని ఆయన అన్నారు. ఎలాంటి చర్చలు, సంప్రదింపులు లేకుండా, న్యాయ నిపుణులు వ్యతిరేకించినా కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన మూడు కొత్త న్యాయ చట్టాలు అత్యంత క్రూరమైనవని, కనీసం ఎఫ్ఐఆర్ లేకుండా పోలీసులు ఎవరినైనా అరెస్ట్ చేసేందుకు పోలీసులకు అధికారాలు ఇవ్వడం దారుణమన్నారు. మణిపూర్ లో అనేక ఘోరాలు జరిగినా ఇంకా ఆ రాష్ట్ర సిఎం పదవిలో కొనసాగడం సిగ్గుచేటని, అదే ఇతర రాష్ట్రాలలో జరిగితే బిజెపి ప్రభుత్వం ఆ ప్రభుత్వాలను భర్తరఫ్ చేసేదని ఆయన అన్నారు.

# 25న ఆవాజ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో భువనగిరిలో 'వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు"పై రౌండ్ టేబుల్ సమావేశాన్ని జయప్రదం చేయండి - ఎంఏ ఇక్బాల్ ఆవాజ్ జిల్లా అధ్యక్షులు



**సి కే న్యూస్ (సంపత్) ఆగస్ట్ 23:**శుక్రవారం రోజున ఆలేరు పట్టణంలో ఆవాజ్ జిల్లా అధ్యక్షులు ఎంఏ ఇక్బాల్ విలేకరులతో మాట్లాడుతూ...ఆదివారం రోజున ఉదయం 10 గంటలకు భువనగిరి పట్టణంలోని దుంపల మల్లారెడ్డి స్మారక భవనంలో కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన వక్ఫ్ బోర్డ్ సవరణ బిల్లుపై రాజకీయ పార్టీలు దళిత సంఘాలు మైనారిటీ సంఘాలతో కలిసి రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు,దేశంలోనే మూడవ అతిపెద్ద స్థిరాస్తి గలసంస్థగా ఉన్నటువంటి వక్ఫ్ బోర్డును పాలకులు ఇప్పటికే నిర్వీర్యం చేశారని ఈ బిల్లు ద్వారా తీసుకువచ్చిన 40 సవరణలు సంబంధిత వర్గాలతో గాని మేధావులతో కానీ సంప్రదించకుండా ఏకపక్షంగా పార్లమెంట్లో కేంద్ర ప్రభుత్వం బిల్లు ప్రవేశపెట్టిందని ప్రధాన రాజకీయపక్షాలు అన్ని ఈ బిల్లును వ్యతిరేకించడం వలన కేంద్ర ప్రభుత్వం జాయింట్ పార్లమెంటరీ కమిటీ (%జూజ%) కి అప్పజెప్పిందని అన్నారు పేద మైనార్టీ వర్గాల సామాజిక అభివృద్ధి కోసం ఉపయోగించవలసిన ఆస్తులను కబ్జాకోరులకు అప్పజెప్పడం కోసమే కేంద్ర ప్రభుత్వం ఈ సవరణలు తీసుకొచ్చిందని అన్నారు.కేంద్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ప్రస్తుతం ఉన్న చట్టాన్ని బలోపేతం చేసి వక్ఫోడ్ బోర్డు కు జ్యూడిషరీ హోదా కల్పించాలని బోర్డు ఆస్తులను కాపాడి సామాజిక అవసరాలు తీర్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు.ఈ నెల 25 ఆదివారం రోజున ప్రధాన రాజకీయ పక్షాలు దళిత సంఘాలు తో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించి వాస్తవాలను ప్రజల ముందుకు తీసుకెళ్లవలసిన అవసరం ఉంది కాబట్టి వివిధ పార్టీ రాజకీయ నాయకులు దళిత సంఘాల నాయకులు హాజరై ఈ రౌండ్ టేబుల్ సమావేశాన్ని జయప్రదం చేయాలని కోరుతున్నట్లు తెలిపారు అబ్దుల్ మతీన్ ఎండి ఖలీల్ ఎండి బద్రుద్దీన్ ఎండి మక్బూల్ ఎండి అఖిల్ తదితరులు వీరితో పాటు ఉన్నారు..

# అటుకులతో వెరైటీ వంటకాలు.. తింటే ఎన్ని లాభాలో...!

భారతదేశం అంతటా ప్రసిద్ధి చెందింది. దీంతో వివిధ రకాల వంటకాలు చేసుకుని తింటారు చాలా మంది. దీనిని ఎక్కువగా ప్రజలు పోహా అని పిలుస్తారు. చాలా మంది అల్పాహారంగా అటుకలను తినడానికి ఇష్టపడతారు. ఎందుకంటే అటుకలతో చాలా రకాల స్నాక్స్ తయారు చేయడం చాలా సులభం. అటుకులు రుచికరమైనది మాత్రమే కాదు. శరీరానికి కూడా మేలు చేస్తుంది. అటుకుల్లో కార్బోహైడ్రేట్ జీర్ణమై పేగు ఆరోగ్యానికి మేలు చేస్తుంది. గట్ ఆరోగ్యం క్షీణించినప్పుడు కడుపు సమస్యలు తలెత్తుతాయి. అప్పుడు మీకు అజీర్ణం, అసిడిటీ వంటి సమస్యలు మొదలవుతాయి. దీనికి పరిష్కారంగా అటుకులు తింటే చక్కటి ఉపశమనం కలుగుతుంది.. అటుకులు తింటే ఉపయోగాలు ఏంటి... అటుకులతో ఎలాంటి వెరైటీ వంటకాలు తయారు చేసుకోవచ్చో తెలుసుకుందాం. . .

అటుకుల్లో ఉండే పోషకాలు: అటుకుల్లో విటమిన్ ఎ, బి6, సీ,డీ,ఈ, కే విటమిన్లు ఉంటాయి. కార్బొహైడ్రేడ్?, ఐరన్?లతో పాటు ఫైబర్ ఎక్కువమోతాదులో ఉంటుంది. సోడియం, పొటాషియం. మెగ్నీషియం, సిలీనియం, పాస్ఫరస్?లు కూడా ఉంటాయి. ఎక్కువ మోతాదులో యాంటీ ఆక్సిడెంట్లను కలిగి ఉంటాయి.

రోజై పిడికెడు అటుకులు తింటే ప్రయోజనాలు

వీటిలో యాంటీ ఆక్సిడెంట్స్ కొలెస్ట్రాల్ ని తగ్గిస్తాయి.

శరీ అక్సిజెన్ సాఫీగా సరఫరా అయ్యేలా సహకరిస్తాయి.

షుగర్ లెవెల్స్ కంట్రోల్ చేస్తాయి. తిన్న తరువాత గ్లూకోజ్ ని చాలానెమ్మదిగా రక్తంలోకి విడుదల చేస్తాయి.

రక్తహీనత సమస్యని తగ్గిస్తాయి.

గర్భిణీలకు, బాలింతలకు బలవర్ధకమైన ఆహారం.

బరువు తగ్గాలనుకునేవారు, షుగర్? పేషెంట్స్ రోజా తింటే మంచిది.

పెరుగులో అటుకులు కలిపి దద్దోజనం లాగా తీసుకోవడం వల్ల కాల్షియం బాగా శరీరానికి అందుతుంది.

కీళ్ల నొప్పులు ఉన్నవారికి అమృతం. . .

**అటుకులతో స్వీట్ డంప్లింగ్స్ తయారీకి కావాల్సినవి**

అటుకులు ... ఒక కప్పు

బెల్లం ...అర కప్పు

మంచి నీళ్లు ...ఒకటిన్నర కప్పులు

ఆకుపచ్చ యాలక్కాయల పొడి.....అర- టీస్పూన్

పచ్చి కొబ్బరి తురుము ....పావు కప్పు

**తయారీ విధానం:** బెల్లంను నానబెట్టి అది కరిగాక వడకట్టాలి. అటుకులను మిక్సీ జార్లో వేసి ఫల్స్ బటన్ ప్రెస్ చేసి బరకగా అయ్యే వరకు గ్రైండ్ చేయాలి. మందపాటి అడుగు ఉన్న పాన్? లో బెల్లం రసం వేసి వేడి చేయాలి. ఉడుకు పట్టాక కొబ్బరి తురుము, యాలుకుల పొడి వేసి కలపాలి. తరువాత పొడి పట్టిన అటుకుల్ని వేసి కలపాలి. చిక్కగా అయ్యేవరకు ఈ మిశ్రమాన్ని కలుపుతూనే ఉండాలి. నీళ్లు అవిరి అయిపోయి బెల్లం, అటుకుల పొడితో బాగా కలిసిపోతుంది. చల్లారే వరకు పక్కన పెట్టాలి. తరువాత చేతులకు కొంచెం నూనె రాసుకుని ఈ మిశ్రమాన్ని కోన్ ఆకారంలో వత్తాలి. ఇడ్లీ పాత్రలో నీళ్లు పోసి ఇడ్లీ ప్లేట్లలో కోలా చేసుకున్న దంప్లింగ్స్ ను పెట్టి పది నిమిషాలు ఆవిరికి ఉడికించాలి. ఉడికిన పది నిమిషాల తరువాత బయటికి తీయాలి...



**అటుకుల కట్‌లెట్ తయారీకి కావలసినవి**

అటుకులు (మందమైనవి).... రెండు కప్పులు (కడిగి, వడకట్టినవి)

పెసరపప్పు.... పావు కప్పు (కడిగి, వడకట్టాలి)

పచ్చిమిర్చి తురుము... ఒక టేబుల్ స్పూన్ ((సన్నగా తరిగాలి)

పాలకూర....పావు కప్పు (సన్నగా తరిగాలి)

కొత్తిమీర... ఒక టేబుల్ స్పూన్ (సన్నగా తరిగాలి)

చక్కెర ..రెండు టీస్పూన్లు

నిమ్మరసం ...రెండు టీస్పూన్లు

ఉప్పు ...రుచికి సరిపడా

నూనె.... మూడు టీస్పూన్లు

**తయారీ విధానం:** అటుకుల్ని జల్లెడలో వేసి ట్యాప్ వాటర్ కింద పెట్టి కొన్ని సెకన్లు ఉంచాలి. రెండు నిమిషాలు పక్కన పెడితే నీళ్లు వడకడతాయి. పెసరపప్పుని సరిపడా నీళ్లలో వేసి ఒక గంట నానబెట్టాలి. తరువాత నీళ్లు వడకట్టి అటుకులు, పచ్చిమిర్చి వేయాలి. వీటిని మిక్సీ జార్లో కచ్చాపచ్చాగా గ్రైండ్ చేయాలి. నీళ్లను కలపవద్దు. ఈ మిశ్రమాన్ని ఒక గిన్నెలోకి తీసి తరిగిన పాలకూర, కొత్తిమీర, చక్కెర, నిమ్మరసం, ఉప్పు వేసి కలపాలి.ఈ మిశ్రమాన్ని పది ఉండలు చేయాలి. వాటిని కట్? లెట్? ఆకారంలో చేతితో పెట్టుకొని వత్తాలి. నాన్ స్టిక్ తవాసుతీసుకుని ఒక టీస్పూన్ నూనె తవ అంతటా రాయాలి.ఐదు కట్ లెట్లను తవా మీద పెట్టి ఒక టీస్పూన్ అయిల్చిలకరించి గోధుమ రంగు వచ్చేవరకు రెండు వైపులాకాల్చాలి. మిగతా వాటికి కూడా అలానే కాల్చి టొమాటో. కెచప్ లేదా గ్రీన్ చట్నీతో తింటే టేస్టీగా ఉంటాయి.

**అటుకుల లడ్డు తయారీకి కావాల్సినవి**

అటుకులు (మీడియం) ...ఒకటిన్నర కప్పులు

ఎండుకొబ్బరి తురుము ...అర కప్పు

చక్కెర ...పావు కప్పు

నెయ్యి....రెండు టేబుల్ స్పూన్లు

మరిగించిన పాలు.... మూడు టేబుల్ స్పూన్లు

జీడిపప్పులు ...ఐదు

కిస్ మిస్... ఒక టేబుల్ స్పూన్

యాలకల పొడి-.... చిటికెడు

**తయారీ విధానం:** పాన్?లో నెయ్యి వేడి చేసి జీడిపప్పు, కిస్?మిస్?లు వేసి వేగించాలి. కిస్ మిస్ ఉబ్బాక తీసిపక్కన పెట్టాలి. అదే పాన్లో అటుకులు వేసి లేత గోధుమరంగు వచ్చేవరకు మీడియం ఫ్లేమ్ మీద వేగించాలి. ఇందులో కొబ్బరి తురుము వేసి ఒక నిమిషం వేగించాలి. వేగించిన పదార్థాలు చల్లారే వరకు ఆగాలి. పచ్చి కొబ్బరి కూడా వేసుకోవచ్చు. కాకపోతే ఎక్కువ రోజులు నిల్వ ఉండదు. చక్కెరను మెత్తగా గ్రైండ్ చేసి అటుకులు, కొబ్బరి మిశ్రమంలో కలపాలి. మరీ మెత్తగా కాకుండా బరకగా ఉండేలా గ్రైండ్ చేయాలి. దీన్ని ఒక గిన్నెలోకి తీసి వేగించిన కిస్ మిస్. జీడిపప్పుల్ని యాలకుల పొడి వేసి కలపాలి . పైనుంచి పాలను చిలకరించి, వెంటనే కలపాలి. చిన్న భాగాలుగా చేసి లడ్డూల్లా తయారు చేసుకోవాలి.

**అటుకుల స్వీట్ తయారీకి కావాల్సినవి**

అటుకులు...ఒక కప్పు

బెల్లం .... పావు కప్పు

పచ్చి కొబ్బరి తురుము... ఆరు టేబుల్ స్పూన్లు

కొబ్బరి పాలు..... మూడు టీస్పూన్స్

యాలక్కాయ... ఒకటి

**తయారీ విధానం:** ఒక టేబుల్ స్పూన్ కొబ్బరి తురుమును గార్నిష్ చేయడం కోసం పక్కన పెట్టాలి. ఒక గిన్నెలో అటుకులు, కొబ్బరి తురుము, యాలకుల గింజలు బెల్లం వేసి బాగా అంటే అటుకులు బెల్లం బాగా కలిసే వరకు కలపాలి. దీని పైన కొబ్బరి పాలు చిలకరించి కలపాలి. కొబ్బరి పాలు అటుకుల్ని మెత్తగా చేస్తాయి. వెంటనే తినొచ్చు లేదా ఫ్రిజ్లో పెట్టి మరుసటి రోజు కూడా తినొచ్చు. ఆ దీన్ని ముందు రోజు రాత్రి చేసి పెట్టకుంటే మరుసటి రోజుకు లేకుండా బ్రేక్ ఫాస్ట్ రెడీగా ఉంటుంది. ఒకవేళ కొబ్బరి తినడం ఇష్టం లేదనుకుంటే బాదం లేదా. మీకు నచ్చిన నట్స్ వాడొచ్చు.

**పెరుగుతో అటుకుల రెసిపి తయారీకి కావలసినవి**

అటుకులు ..ఒక కప్పు

పెరుగు.... పావుకప్పు

కీరదోసకాయ...ఒకటి (చెక్కు తీసి, ముక్కలు తరిగినది)

పచ్చి కొబ్బరి తురుము ....మూడు టేబుల్ స్పూన్స్

అల్లం తరుగు...కొంచెం

ఉప్పు ....రుచికి సరిపడా

కొత్తిమీర కట్ట... ఒకటి (తరిగి)

తాలింపునకు .... నెయ్యి ఒక.. టీస్పూన్

ఆవాలు, జీలకర్ర ....ఒక్కోటి అర టీస్పూన్ చొప్పున

పచ్చిమిర్చి.... రెండు(నిలువుగా కోసినవి)


**తయారీ విధానం :** అటుకుల్ని రెండు నిమిషాలు నీళ్లలో నానబెట్టాలి. కాస్తం మందంగా ఉన్న అటుకులు అయితే ఐదు నిమిషాలు నానబెడితే మెత్తబడతాయి అటుకులు మెత్తబడ్డాక నీళ్లు వంపేసి జల్లీలో అటుకుల్ని వేస్తే నీళ్లు పోతాయి. ఓ మాదిరి మంట మీద నెయ్యి వేడి చేసి ఆవాలు వేయాలి. అవి చిటపటమంటున్నప్పుడు జీల కర్ర, పచ్చిమిర్చి, అల్లం ముక్కలు వేసి ఒక నిమిషము వేగించి స్టవ్? ఆపేయాలి. ఈ తాలింపును నానబెట్టిన అటుకుల్లో వేసి పెరుగు, కీర దోసకాయ తరుగు, కొబ్బరి తురుము, ఉప్పు వేసి కలపాలి. ఉప్పు రుచి చూసి సరపడకపోతే కొంచెం కలుపుకోవాలి కొత్తిమీర తరుగుతో గార్నిష్ చేస్తే రెడీ.


# ఓల్డ్ సిటీ మెట్రో లైన్ పనులు వేగవంతం

## MGBS టూ చంద్రాయన్ గుట్ట మెట్రో లైన్

ఎంజీబీఎస్ నుంచి చంద్రాయన్ గుట్ట వరకు ఓల్డ్ సిటీ మెట్రో లైన్ భూసేకరణ కార్యక్రమం వేగవంతం చేశామని హెచ్ఎంఆర్ఎల్, హెచ్ఎంఏఎల్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు. ఎంజీబీఎస్, చంద్రాయన్ గుట్ట మధ్య 7.5 కీలోమీటర్ల పొడవునా రోడ్డు విస్తరణ, మెట్రో స్టేషన్ల నిర్మాణానికి దాదాపు 1200 ఆస్తులపై ప్రభావం ఉంటుందని ఆయన వివరించారు. ఇందుకు గాను ఇప్పటికే భూసేకరణ చట్టం 2013 క్రింద 400 ఆస్తులకు సంబంధించిన భూసేకరణ నోటిఫికేషన్లు జారీ చేశామని వెల్లడించారు. తెలుగు, ఆంగ్లం, ఉర్దూ వార్తాపత్రికల్లో కూడా ఈ నోటిఫికేషన్లను ప్రచురించడం జరిగిందన్నారు.

జీహెచ్ఎంసి మాస్టర్ ప్లాన్ ప్రకారం 100 అడుగుల వెడల్పుతో రహదారి విస్తరణ జరుగుతుందని ఆయన చెప్పారు. అయితే స్టేషన్ల వద్ద మాత్రం 120 అడుగుల వెడల్పులో విస్తరణ జరుగుతుందన్నారు. దారులీఫా జంక్షన్ నుండి శాలిబండ జంక్షన్ వరకు ప్రస్తుతం రహదారి వెడల్పు 50 అడుగుల నుండి 60 అడుగుల వరకు, శాలిబండ జంక్షన్ నుండి చంద్రాయన్ గుట్ట జంక్షన్ వరకు 80 అడుగుల వెడల్పు ఉందని ఎండీ ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు. దారుల్షిఫా, శాలిబండ మధ్య చాల ఆస్తుల విషయంలో ఒక్కొక్కటి 20 నుండి 25 అడుగుల చొప్పున విస్తరణ చేయాల్సి ఉంటుందని, అలాగే శాలిబండ నుంచి చంద్రాయన్ గుట్ట మధ్య ఒక్కో ఆస్తి 10 అడుగుల వరకు విస్తరణ చేయాల్సి ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. స్టేషన్లు, వంపు అధికంగా ఉన్న ప్రాంతాల్లోని భూసేకరణ విషయంలో మాత్రం రహదారి విస్తరణ కాస్త ఎక్కువగా ఉంటుందన్నారు. సాంప్రదాయంగా వస్తున్న సర్వే పద్ధతులతో పాటు 3డీలో వీక్షించే విధంగా లైడార్ డ్రోన్ సర్వే కూడా చేసినట్టు ఎండీ ఎన్వీఎస్ రెడ్డి వెల్లడించారు. దీని వల్ల ప్రభావితం అయ్యే ఆస్తులతో పాటు చుట్టుపక్కల ఉన్న ఆస్తులను కూడా వీక్షించవచ్చని అన్నారు. ప్రభావిత నిర్మాణాల విలువను అంచనా వేసేందుకు హెచ్ఎంఎల్ ఇంజినీర్లు, సిబ్బంది స్థాయిలో సర్వే నిర్వహిస్తున్నారని ఆయన



తెలిపారు. ఈ మెట్రో మార్గం వెంబడి ఉండే 103 మతపరమైన, సున్నితమైన కట్టడాల పరిరక్షణ విషయంలో అదనపు జాగ్రత్తలు తీసుకుంటున్నామని చెప్పారు. ఈ నిర్మాణాలను విలక్షణ ఇంజినీరింగ్ పద్ధతుల ద్వారా సంరక్షించేలా, పిల్లర్లు, స్టేషన్ల వద్ద జాగ్రత్తగా సర్దుబాటు చేస్తూ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్తామని ఎండీ తెలిపారు.ప్రభావిత ఆస్తులకు సంబంధించిన యజమానులు హెచ్ఎంఎల్ భూ సేకరణ అధికారి కార్యాలయం వద్ద నిర్దిష్ట గడువులోగా తమ అభ్యంతరాలు దాఖలు చేయవచ్చని, వివరాలు పొందవచ్చని ఆయన చెప్పారు. భూ సేకరణ చట్టం అనుసరించి చేపడుతున్న ఈ భూసేకరణ కార్యక్రమం 8 నెలల్లో పూర్తి కావచ్చని ఎండీ ఎన్వీఎస్ రెడ్డి వెల్లడించారు.

# టీడీపీలో చేరిన 16 మంది కౌన్సిలర్లు... 'సైకిల్' ఖాతాలో మాచర్ల మున్సిపాలిటీ

మాచర్ల మున్సిపాలిటీలో అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. 16 మంది వైసీపీ కౌన్సిలర్లు తాజాగా టీడీపీలో చేరారు. దాంతో మాచర్ల మున్సిపాలిటీ టీడీపీ ఖాతాలో చేరింది. మాచర్ల మున్సిపల్ చైర్మన్ చిన్న ఏసోబు వారం కిందటే రాజీనామా చేయగా... వైస్ చైర్మన్ పోలూరు నరసింహారావును నేడు చైర్మన్ గా ఎన్నుకున్నారు.

ఈ క్రమంలో పోలూరు నరసింహారావు చైర్మన్ గా ప్రమాణస్వీకారం చేశారు. పోలూరు నరసింహారావు ఇప్పటికే మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి ఆధ్వర్యంలో టీడీపీలో చేరారు. మాచర్ల మున్సిపాలిటీ పరిధిలో 31 వార్డులు ఉండగా... ఇటీవలే 14 మంది కౌన్సిలర్లు టీడీపీలో చేరారు. తాజాగా 16 మంది కౌన్సిలర్లు టీడీపీలో చేరడంతో టీడీపీకి ఎదురులేకుండా పోయింది.

# హేమకు ఊరట.. సస్పెన్షన్ ఎత్తివేసిన 'మా'

**బెంగళూరు డ్రగ్స్ కేసులో అరెస్టైన హేమ**

**హేమపై సస్పెన్షన్ వేటు వేసిన 'మా'**

**తన మెడికల్ రిపోర్టులను సమర్పించిన హేమ**

సినీ నటి హేమకు ఊరట లభించింది. ఆమెపై విధించిన సస్పెన్షన్ ను మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ (మా) ఎత్తివేసింది. అసోసియేషన్ అధ్యక్షుడు మంచు విష్ణు ఆదేశాలతో హేమపై నిషేధాన్ని ఎత్తేస్తూ తీసుకున్న నిర్ణయానికి కమిటీ ఆమోదముద్ర వేసింది.బెంగళూరులో జరిగిన రేవ్ పార్టీ కేసులో హేమను అక్కడి పోలీసులు అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. కోర్టు ఆమెకు రిమాండ్ కూడా విధించింది. ఇటీవలే ఆమె బెయిల్ పై బయటకు వచ్చారు. డ్రగ్స్ కేసు నేపథ్యంలో హేమపై 'మా' సస్పెన్షన్ వేటు వేసింది. అయితే తాను డ్రగ్స్ తీసుకోలేదని... మీడియాలో వచ్చిన వార్తలను ఆధారంగా తీసుకుని తనను సస్పెండ్ చేయడం సరికాదని హేమ ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలోనే అత్యున్నత ప్రమాణాలు కలిగిన ల్యాబ్ లో పరీక్షలు



చేయించుకున్నట్టు ఆమె రిపోర్టులు కూడా సమర్పించారు. హేమ ఆధారాలను పరిశీలించిన 'మా' ఎగ్జిక్యూటివ్ కమిటీ ఆమెపై సస్పెన్షన్ ను ఎత్తివేస్తున్నట్టు ప్రకటించింది.

# ఒంటరితనం తట్టుకోలేక నా ఫ్రెండ్ సూసైడ్: మెగాస్టార్ చిరంజీవి



హైదరాబాద్: కల్చరల్ క్లబ్?లు మనిషికి ఒంటరితనాన్ని దూరం చేస్తాయని ప్రముఖ నటుడు చిరంజీవి అన్నారు. శుక్రవారం హైదరాబాద్?లోని ఎమ్మెల్యే, ఎంపీ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన కల్చరల్ క్లబ్?ను మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, కొండా సురేఖ, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, చిరంజీవి కలసి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన చిరంజీవి మాట్లాడుతూ.. కాలనీ కల్చరల్ క్లబ్?ల వద్ద 60 ఏళ్ళు దాటిన నలుగురు, ఐదుగురు వ్యక్తులు కలిస్తే కుర్రాల్లా వ్యవహరిస్తున్నారని అన్నారు. లోన్లీగా ఫీలవుతూ ఆత్మహత్య చేసుకోవాలనే ప్రయత్నించే వ్యక్తులకు అలాంటి ఆలోచనలు రాకుండా కల్చరల్ క్లబ్?లు దూరం చేస్తాయని అభిప్రాయపడ్డారు. రంగనాథ్ అనే నా స్నేహితుడు ఒంటరితనం తట్టుకోలేక ఆత్మహత్య చేసుకున్నాడని ఈ సందర్భంగా చిరంజీవి గుర్తు చేసుకుని ఎమోషనల్ అయ్యారు. కల్చరల్ క్లబ్?లు ఇంకా పెరగాలని ఆకాంక్షించారు చిరు. నూతనంగా ఏర్పాటు చేసిన కల్చరల్ క్లబ్?లో స్పెషల్ ఇన్వైటీగా నాకు సభ్యత్వం కల్పిచడం సంతోషంగా ఉందన్నారు.

## హైదరాబాద్‌లో లంచం తీసుకుంటూ

# పట్టుబడిన టాక్స్ ఆఫీసర్



హైదరాబాద్ : నాంపల్లిలో కమర్షియల్ టాక్స్ ఆఫీసర్ లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. నారాయణ గూడా సర్కిల్ లో కామర్షల్ టాక్స్ ఆఫీసర్ గా పనిచేస్తున్న వసంత ఇందిరా కుమారి శుక్రవారం ఏసీబీ వలకు చిక్కింది. కమర్షియల్ టాక్స్ కార్యాలయంలో లంచం తీసుకుంటూ ఆమె దొరికిపోయింది. ఓ షాప్ లైసెన్స్ కోసం రూ.35వేలు లంచం తీసుకుంటూ ఏసిబి కి రెడ్ హ్యాండ్ గా పట్టుబడింది వసంత ఇందిరా కుమారి.

# షూటింగ్‌లో గాయపడిన హీరో రవితేజ: ఆస్పత్రిలో ఆపరేషన్



ప్రముఖ సినీ హీరో రవితేజ సినిమా షూటింగ్ లో గాయపడ్డారు.. ఆర్టీ75 సినిమా షూటింగ్ లో పాల్గొన్న రవితేజకు ప్రమాదవశాత్తు కుడిచేతికి గాయమైంది. అయితే గాయంతోనే షూటింగ్ లో పాల్గొన్నారు రవితేజ.. కుడిచేతికి గాయం ఎక్కువ కావడంతో హైదరాబాద్ లోని యశోద ఆస్పత్రికి తరలించారు. రవితేజ కుడిచేతికి ఆపరేషన్ చేశారు. వైద్యులు.. ఆరు వారాల పాటు విశ్రాంతి తీసుకోవాలని వైద్యులు సూచించారు.

ప్రస్తుతం హీరో రవితేజ.. భాను భోగవరపు అనే కొత్త దర్శకుడి సినిమాలో నటిస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ హైదరాబాద్ లోనే జరుగుతున్నది. యాక్షన్ పార్ట్ షూట్ చేస్తున్న సమయంలో.. బ్యాలెన్స్ తప్పి కింద పడినట్లు తెలుస్తోంది. దీంతో కుడి చేతి కండరం చిట్టినట్లు సమాచారం. నొప్పి భరించి మరీ.. షూటింగ్ పార్ట్ కంప్లీట్ చేసి ఆస్పత్రికి వెళ్లినట్లు షూటింగ్ వర్గాలు చెబుతున్నాయి. గాయం తీవ్రత కొంచెం ఎక్కువగానే ఉండటంతో.. ఆగస్ట్ 22వ తేదీ గురువారం సర్జరీ జరిగినట్లు చెబుతున్నారు యూనిట్ వర్గాలు. డాక్టర్ల సూచనలతో ఆరు వారాలు విశ్రాంతి తీసుకోవాలని రవితేజ నిర్ణయించినట్లు తెలుస్తుంది. భాను భోగవరపు దర్శకత్వంలో షూటింగ్ జరుపుకుంటున్న ఈ సినిమా.. రవితేజకు 75వ సినిమా. ఈ మూవీలో హీరోయిన్ గా శ్రీలీల నటిస్తున్నారు.

# స్వల్ప లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

దేశీయ స్టాక్ మార్కెట్లు ఈరోజు స్వల్ప లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని ప్రతికూల సంకేతాలు మన మార్కెట్లపై ప్రభావం చూపాయి. ఐటీ రంగంలో అమ్మకాలు కూడా సూచీలను ఒత్తిడికి గురి చేశాయి. ఈరోజు ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 33 పాయింట్ల లాభంతో 81,086కి చేరుకుంది. నిఫ్టీ 12 పాయింట్లు పెరిగి 24,823 వద్ద స్థిరపడింది.

**బీఎస్ఈ సెన్సెక్స్ టాప్ గెయినర్స్:**

టాటా మోటార్స్ (1.53%), సన్ ఫార్మా (1.44%), భారతి ఎయిర్ టెల్ (1.33%), ఐసీఐసీఐ బ్యాంక్ (1.05%), మహీంద్రా అండ్ మహీంద్రా (0.97%).

**టాప్ లూజర్స్:**

టెక్ మహీంద్రా (-1.17%), ఏషియన్ పెయింట్స్ (-0.98%), టైటాన్ (-0.97%), ఇన్ఫోసిస్ (-0.94%), టీసీఎస్ (-0.80%)

CK NEWS చంద్రకాంత్ తెలుగు దినపత్రిక

# ఆక్రమణలతోనే ఈ దుస్థితి...

ఢిల్లీ, ముంబై, చెన్నై, బెంగళూరు, హైదరాబాద్ ఇలా అన్ని మెట్రో సిటీస్ వరద బాధిత నగరాలే. ఎందుకంటే నగరాలు వేగంగా విస్తరిస్తున్నాయి. భూముల విలువ విపరీతంగా పెరిగిపోయింది. ప్రైమ్ లొకేషన్ లో గజం దొరికినా చాలు అన్నట్లుగా పరిస్థితి మారిపోయింది. దీంతో కొందరు నాలాలు, చెరువుల భూముల్ని కబ్జా చేయడం మొదలు పెట్టారు. అందుకే హైదరాబాద్ సహా మెట్రో నగరాలది ఇదే పరిస్థితి. మన హైదరాబాద్ విషయానికే వద్దాం. భాగ్యనగరానికి 400 ఏళ్ల చరిత్ర ఉంది. 1925 నాటికి భాగ్యనగర జనాభా నాలుగున్నర లక్షలు మాత్రమే. 1950 నాటికి 10 లక్షల దాకా చేరుకుంది. ఇప్పుడు కోటి దాటిపోయింది. మరి సౌకర్యాలు ఇంకెంత పెరిగి ఉండాలి. ఎప్పుడో నిజాం కాలం నాటి డ్రైనేజీలే ఇంకా వాడడంతోనే హైదరాబాద్ కు తరచూ ఈ సమస్య వస్తోంది. పెరుగుతున్న జనాభాకు తగ్గట్లు గత పాలకులు సరైన చర్యలు తీసుకోకపోవడం, కార్యాచరణ రెడీ చేసినా అవి ముందుకు జరగకపోవడంతో సమస్యలు పెరిగి ఇదిగో ఇలా రోడ్లే చెరువులుగా మారిపోయిన సీన్ కనిపిస్తోంది, ఓ స్టడీ ప్రకారం హైదరాబాద్ లో 5 శాతం జనాభాకు వరదలతో హైరిస్క్ ఉంటోంది. ఏకంగా 93 శాతం జనాభాకు మధ్యస్థంగా ఫ్లడ్ రిస్క్ ఉంటోంది. ఇక కేవలం 2 శాతం జనాభాకే లో రిస్క్ ఉంది. అంటే సిటీలో మెజారిటీ జనాభాకు వరద ముప్పు ఉంది. ఇళ్లల్లోకి నీరు చేరడం, లోతట్టు ప్రాంతాలు మునిగిపోవడం, ఫలితంగా ట్రాఫిక్ జామ్ అవడం.. ఇలా అంతా ఎఫెక్ట్ అవుతున్నారు. ఇప్పుడు హైడ్రా చెరువుల ఆక్రమణలపై ఉక్కుపాదం మోపుతోంది. మరి నాలాలపై అక్రమ నిర్మాణాల విషయంలోనూ అదే స్పీడ్ చూపుతారా అన్న చర్చ సిటీ జనాల్లో పెరుగుతోంది. ఎందుకంటే అంతా గట్టిగా అనుకుంటేనే మార్పుకు నాంది పడుతుంది. అలా జరిగినప్పుడే సిటీ జనాభా పెరిగినా ఎవరికీ ఇబ్బంది లేకుండా ఎవరి పని వాళ్లు చేసుకునే వీలు కలుగుతుంది. లేదంటే ఇదిగో ఇంకెన్నాళ్లైనా ఇలాగే ఉంటుంది..హైదరాబాద్ లో చిన్న చినుకులకే వ్యవస్థ ఆగమైపోతోంది. కేవలం 2 సెంటీమీటర్ల వర్షపాతాన్ని తట్టుకునే డ్రైనేజీ వ్యవస్థ మన దగ్గర ఉంది. చాలా చోట్ల మురుగు నీళ్లు, వరద వెళ్లేందుకు ప్రత్యేక వ్యవస్థలు లేవు. రెండూ ఒకే ప్రవాహంలో వెళ్లడమే. అసలు హైదరాబాద్ పరిస్థితి వానాకాలంలోనే తెలుస్తుంది. సిటీలో 10 సెంటీమీటర్లకు పైగా ఏకధాటిగా వర్షం కురిస్తే అంతేసంగతి మరి. ఇది ఈ ఒక్కరోజులో జరిగింది కాదు. జనాభా విపరీతంగా పెరుగుతున్నా అందుకు తగ్గట్లు చర్యలు తీసుకోలేదు. ఎక్కడికక్కడ భవన నిర్మాణాలు పెరగడంతో ఫీడర్ చానళ్లు మూసుకుపోయాయి. చెరువులు, కుంటలు, ఫీడర్ చానెల్స్ ధ్వంసం కావడంతో నీళ్లన్నీ రోడ్లపైనే పారుతున్నాయి. హైటెక్ హంగులతో డెవలప్ అయిన మాదాపూర్, గచ్చిబౌలి ఏరియాల్లోనూ గంటకు రెండు సెంటీమీటర్ల వర్షపాతాన్ని మాత్రమే తట్టుకునే డ్రైయిన్స్ ఉన్నాయంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. అందుకే ఎక్కడ రోడ్లపై వర్షం నీళ్లు నిలిచినా.. గంటల కొద్ది ట్రాఫిక్ జామ్ లు హైదరాబాద్ లో కామన్ అయ్యాయి. గంటలు గడిస్తే గానీ డెస్టినేషన్ చేరుకోలేని దుస్థితి.హైదరాబాద్ లో వస్తున్నదంతా నదీప్రాంత వరదే కాదు. అంతాకూడా అర్బనైజేషన్ ఎఫెక్టే అంటున్నారు. నగరీకరణ వరదలకు మరో ప్రధానకారణమంటున్నారు. హైదరాబాద్ అంటే లేక్ సిటీ అని పేరుండేది. ఒకప్పుడు సిటీకి నీటిని అందిస్తూ భూగర్భ జలాన్ని కూడా పెంచిన ఎన్నో చెరువులు ఇవాళ నీటితో కాక ఇళ్లతో నిండి ఉండడం చూస్తూనే ఉన్నాం. హైడ్రా అనే వ్యవస్థ వచ్చి అక్రమ నిర్మాణాలను కూల్చుతున్నదీ చూస్తున్నాం. అయితే ఇదే హైడ్రా స్పీడ్ నాలాల దాకా వస్తుందా అన్నది కీలకంగా మారింది. రాజధానిలో భూముల విలువ విపరీతంగా పెరగడంతో నాలాలు, చెరువులే రాజ మార్గంగా కబ్జా దార్లకు కనిపిస్తున్నాయి. దీంతో చెరువుల్లోకి వెళ్లాల్సిన వర్షపు నీరు రోడ్లపైకి, ఇండ్లల్లోకి చేరి నగరాన్ని ముంపు ముంగిట్లోకి తెచ్చాయి.3700 కోట్ల రూపాయలతో పూర్తిస్థాయి భూగర్భ డ్రైనేజీ వ్యవస్థను నిర్మిస్తామని గత ప్రభుత్వం ప్రకటించినప్పటికీ మురుగునీటిపారుదల వ్యవస్థ ఆధునీకరణ చేయడంలో మాత్రం విఫలమైంది. స్ట్రాటజిక్ నాలా డెవలప్ మెంట్ ప్రాజెక్ట్ కూడా ఆశించినంత ఫలితం ఇవ్వలేదు. గ్రేటర్ హైదరాబాద్ విస్తీర్ణం 625 చదరపు కిలోమీటర్లు. జనాభా కోటి దాటింది. నగరంలో రోజూ 1400 మిలియన్ లీటర్ల మురుగు నీరు ఉత్పత్తి అవుతోంది. ఇందులో 700 మిలియన్ లీటర్ల మురుగు నీటిని జలమండలి ఎస్టీపీల్లో శుద్ధి చేస్తోంది. మిగతా మురుగు నీరు ఎలాంటి శుద్ధి ప్రక్రియ లేకుండానే సమీప చెరువులు, మూసీలో కలుస్తోంది. గ్రేటర్ పరిధిలో 1500 కిలోమీటర్ల మేర విస్తరించిన నాలాలపై వేలాదిగా అక్రమ నిర్మాణాలు ఉన్నాయి. ఈ నాలాలను సమూలంగా ప్రక్షాళన చేయాలంటున్నారు. విస్తరించాలి కూడా.నాలాల ఆధునీకరణ ఆవశ్యకతను ప్రజలకు అర్థమయ్యేలా వివరించడం, ఇందుకోసం రాజకీయ పార్టీలు, ఎన్జీఓల సహకారం తీసుకోవడం కూడా ముఖ్యంగానే మారింది. కానీ నాలాలపై అక్రమ నిర్మాణాలను కూల్చుదామంటే మొదట అడ్డొచ్చేది పొలిటిషీయన్లే అంటున్నారు. ఎందుకంటే అక్కడ ఉండేది వారి ఓటర్లు.. లేదంటే వారి అనుచరగణం ఉండడమే కారణం. ఎక్కడ వ్యతిరేకత వస్తుందోనన్న ఉద్దేశంతో కూల్చివేతలకు ఇన్నాళ్లూ వెనుకడుగు వేశారు. కానీ ఇకపై సిటీలో సీన్ ఎలా ఉంటుందన్నదే చూడాలి,ప్రజలకు మేలు జరిగే పని కావాలంటే పాలకుడు పకడ్బందీగా ఉండాలి. కఠిన నిర్ణయాలైనా తీసుకునేందుకు సిద్ధంగా ఉండాలి. అందరినీ ఒప్పించాలి. మెప్పించాలి. అప్పుడే సమస్యల నుంచి శాశ్వత విముక్తి దొరుకుతుంది. హైదరాబాద్ లో చెరువుల ఆక్రమణలపై ప్రస్తుతం హైడ్రా దూకుడు పెంచింది. అలాగే నాలాల పరిస్థితి ఏంటన్న ప్రశ్నలు వస్తున్నాయి. వరద నీటిని మురుగునీటిని తరలించే నాలాలు అంతకంతకూ కుంచించుకుపోయాయి. వాటిపై అక్రమ నిర్మాణాలు వెలిశాయి. దీంతో కాస్త గట్టిగా వర్షం పడితే నాలాలు పొంగి, రోడ్లు, లోతట్టు కాలనీలను ముంచెత్తుతున్నాయి.

# కంటి చూపును కాపాడే ఆహారాలు ఇవి..!

## చేపలు, కోడిగుడ్లు మంచివి

## క్యారెట్లు, పాలకూర, బాదం గింజలు తీసుకోవచ్చు

## వీటిల్లో కంటిని కాపాడే ఇంగ్రెడియంట్లు



సర్వేంద్రియానాం నయనం ప్రధానం. మన శరీరంలో కళ్లకు ప్రాధాన్యం ఎంతో ఉంటుంది. కావాల్సిన పోషకాలు అందేలా చూసుకుంటే చాలు.. కంటి చూపును జాగ్రత్తగా కాపాడుకోవచ్చు. అలాగే, కంటి నరాలపై ఒత్తిడి లేకుండా చూసుకోవాలి. మధుమేహం, బీపీ ఉన్న వారు వాటిని నియంత్రణలో పెట్టుకుని, పోషకాహారం అందించడం ద్వారా కంటిచూపు దెబ్బతినకుండా చూసుకోవచ్చు. పోషకాలంటే విటమిన్ ఏ, ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్స్ అందించాలి.

కంటి చూపు ఎందుకు తగ్గుతుంది? అనే దానికి వయసు పెరగడం ఒక కారణం. ఫోన్లు, కంప్యూటర్ల స్క్రీన్లను గంటల తరబడి చూస్తుంటే కంటికి విశ్రాంతి తగ్గి, నష్టం జరుగుతుంది. ఇవి కాకుండా ఒత్తిడి, పోషకాల లేమితోనూ కంటి చూపు మసకబారుతుంది.

**చేపలు**

కంటికి చేపలు ఎంతో మంచి చేస్తాయి. చేపల్లోనూ సాల్మన్ రకం మంచివి. వీటిల్లో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్స్ పుష్కలంగా లభిస్తాయి. ఇవి ఆరోగ్యకరమైన కొవ్వులు. కనుక ఇవి చెడు కొవ్వులను తగ్గిస్తాయి. కళ్లు పొడిబారిపోకుండా, రెటీనాకు మేలు చేస్తాయి.

**బాదం గింజలు**

ఆల్మండ్స్ లో విటమిన్ ఈ తగినంత ఉంటుంది. ఇది కంటికి రక్షణనిస్తుంది. వయసు మీరడం వల్ల వచ్చే మాక్యులర్ డీజనరేషన్ నుంచి కాపాడుతుంది. అయితే, రోజులో బాదం గింజలను ఎక్కువ కాకుండా తీసుకోవాలి. అంటే ఒకేసారి మితిమీరి తినకూడదు.

**గుడ్లు**

కోడి గుడ్లలో విటమన్ ఏ, లూటిన్, జియాక్సాంతిన్, జింక్ ఉంటాయి. విటమిన్ ఏ కంటి కార్నియాకు ఎంతో అవసరం. కంటిలో కనిపించే ఉపరితలాన్ని కార్నియాగా పేర్కొంటారు. లూటిన్, జియాక్సాంతిన్ కంటికి సమస్యలు రాకుండా రక్షణనిస్తాయి. రెటీనా ఆరోగ్యానికి జింక్ సాయపడుతుంది.

లూటిన్, జియాక్సాంతిన్ ను మన శరీరం తయారు చేసుకోలేదు. పాలకూరలోనూ ఇవి లభిస్తాయి.

**క్యారెట్లు**

క్యారెట్లలోనూ విటమిన్ ఏ పుష్కలంగా లభిస్తుంది. పైన చెప్పుకున్న ప్రయోజనాలకు అదనంగా, ఇన్ఫెక్షన్ల నుంచి కూడా విటమిన్ ఏ రక్షణనిస్తుంది.



నానబెట్టిన బాదం గింజలను రోజూ ఉదయం తినాలి

పొద్దున్నే నిమ్మరసం కలిపిన నీరు తాగాలి

స్ట్రెచింగ్ వ్యాయామాలతోనూ మంచి ఫలితాలు

# ఇలా చేస్తే.. జీర్ణక్రియకు తిరుగుండదు!

నేడు మారిన జీవనశైలి వల్ల ఎంతో మంది జీర్ణ సంబంధిత సమస్యలను ఎదుర్కొంటున్నారు. మన జీర్ణ వ్యవస్థ శరీరానికి కావాల్సిన ముఖ్యమైన పోషకాలను సంగ్రహిస్తుంది. వ్యర్థాలను తొలగిస్తుంది. నోటి నుంచి పేగుల వరకు ఈ వ్యవస్థకు ఎంతో ప్రాధాన్యం ఉంది. కడుపులో అసౌకర్యం, జీర్ణ సమస్యలతో తిన్నది వంటికి కూడా పట్టదు. బరువు తగ్గుతారు. ఈ సమస్యల నుంచి బయట పడేందుకు, జీర్ణశక్తిని పెంచుకునే ఉపాయాలు ఉన్నాయి.

**బాదం గింజలు**

బాదం గింజల్లో మంచి పోషకాలు ఉంటాయని తెలిసిందే. విటమిన్ ఈ, మెగ్నీషియం, మాంగనీస్, కాపర్, ప్రొటీన్, ముఖ్యమైన కెమికల్స్, ఫ్లావనాయిడ్, మినరల్స్ ఉంటాయి. మంచి కొలెస్ట్రాల్ కు కారణమవుతుంది. చెడు కొలెస్ట్రాల్, రక్తపోటును తగ్గిస్తుంది. దీంతో గుండె కు కూడా రక్షణ ఏర్పడుతుంది. అమెరికన్ జర్నల్ ఆఫ్ క్లినికల్ న్యూట్రిషన్ లో ప్రచురితమైన తాజా అధ్యయనం ఫలితాల ప్రకారం.. ప్రతి రోజూ బాదం తినడం వల్ల బ్యుటిరేట్ సింథసిస్ ప్రక్రియ మెరుగుపడుతుందని తెలిసింది. ఇది షార్ట్ చైన్ ఫ్యాటీ యాసిడ్. దీనివల్ల పేగుల ఆరోగ్యం బలపడుతుంది. పైగా బాదంలో ఉండే ఫైబర్ కూడా జీర్ణవ్యవస్థకు మంచి చేస్తుంది.

**నిమ్మరసం కలిపిన నీరు**

మనలో ఎక్కువ మందికి ఉదయం నిద్ర లేవగానే టీ లేదా కాఫీ తాగే అలవాటు ఉంటుంది. కానీ దీనికి బదులు నిమ్మరసం కలిపిన నీరు తాగి చూడండి. ఇది జీర్ణ వ్యవస్థకు ప్రేరణనిస్తుంది. కడుపుబ్బరం, కడుపులో మంట నుంచి ఉపశమనం లభిస్తుంది. ఎందుకంటే నిమ్మరసం కడుపులోకి వెళ్లిన తర్వాత అక్కడి నుంచి టాక్సిన్లను బయటకు పంపిస్తుంది. నిమ్మలో ఉండే అసిడిటీ జీర్ణ రసాలను ఉత్పత్తయ్యేలా చేస్తుంది. దీంతో తీసుకున్న ఆహారం కూడా చక్కగా జీర్ణమవుతుంది.

**వ్యాయామం**

ఉదయం వేళ వ్యాయామం మరో ముఖ్యమైన అంశం. స్ట్రెచింగ్ వ్యాయామాలు చేయాలి. యోగా చేసుకోవచ్చు. రక్త ప్రసరణ పెరిగేలా వేగంగా నడవడం, ఏరోబిక్ వ్యాయామాలు, లేదంటే కాళ్లూ, చేతులను కదిలించేవి అయినా చేసుకోవచ్చు. దీనివల్ల కూడా జీర్ణశక్తి బలపడుతుంది. ముక్కు ద్వారా దీర్ఘ శ్వాస తీసుకుని నోటి ద్వారా విడుదల చేసేదీ అనుసరించొచ్చు.



## ఎల్లి అవ్రామ్ యొక్క అద్భుతమైన బ్లాక్ డ్రెస్ లుక్

# అనుపమ పారితోషికం డబుల్




ఇటీవల అనుపమ పరమేశ్వరన్ గేమ్ మారిందని స్పష్టంగా అర్థమవుతోంది. ఈ క్యూట్ బ్యూటీ తన గేమ్‌లో ఉత్తమస్థానంలో ఉంది. మలయాళ చిత్రం 'ప్రేమమ్'తో తెరంగేట్రం చేసిన ఈ క్యూటీ గత 9 సంవత్సరాలుగా అన్ని సౌతిండియా చిత్రాలలో కనిపించింది. గత రెండు తెలుగు చిత్రాలైన కార్తికేయ 2 – టిల్లు స్క్వేర్ బ్లాక్ బస్టర్ హిట్లుగా నిలిచాయి. అనుపమ నటించిన తమిళ చిత్రం సైరన్ కూడా విజయవంతమైంది. కార్తికేయ 2 తర్వాత అనుపమ మరోసారి నిఖిల్ సిద్ధార్థ్‌తో 18 పేజీస్ కోసం జతకట్టింది. ఇది సానుకూల సమీక్షలను అందుకుంది. ఈ విజయాలతో అనుపమ పరమేశ్వరన్ ఫేజ్ మారింది. తాజాగా టిల్లు స్క్వేర్ ఘనవిజయంతో అనుపమ స్థాయి మరింత పెరిగింది. టిల్లు గాని గాళ్ ఫ్రెండ్ పాత్రలో అనుపమ అద్భుతంగా నటించింది. మునుపటితో పోలిస్తే ఈ బ్యూటీలో గ్లామరస్ కంటెంట్ ఎలివేషన్ అదనపు హంగును జోడించింది. ఇటీవలి బాక్సాఫీస్ విజయాల దృష్ట్యా అనుపమ ఆలోచన మారిందని, నటిస్తున్న ప్రతి చిత్రానికి తన పారితోషికాన్ని రెట్టింపు చేసిందని గుసగుసలు వినిపిస్తున్నాయి. గతంలో ఒక్కో సినిమాకు లక్షల్లో అందుకునేది. ఇప్పుడు ఊహించనంత పెద్ద మొత్తం వసూలు చేస్తోందని గుసగుస వినిపిస్తోంది. అంతేకాదు.. అనుపమ కెరీర్ మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లుతోంది. ఇప్పటికిప్పుడు కొన్ని చెప్పుకోదగ్గ చిత్రాల్లో ఈ బ్యూటీ నటిస్తోంది. టిల్లు స్క్వేర్ తర్వాత అనుపమ సన్నివేశాన్ని తెలివిగా ఎన్ క్యాష్ చేస్తోందనేది ఇన్ సైడ్ టాక్. ఈ బ్యూటీ హనుమాన్ దర్శకుడు ప్రశాంత్ వర్మతో తదుపరి 'ఆక్టోపస్' అనే భారీ సినిమాలో నటించనుంది. ఇప్పటి వరకు ఈ ప్రాజెక్ట్ గురించి పెద్దగా లీకులు అందలేదు. అనుపమ పరమేశ్వరన్ ప్రధాన పాత్రలో బైసన్ –లాక్‌డౌన్ అనే రెండు ప్రాజెక్ట్‌లు ఇటీవల ప్రకటించారు. మారి సెల్వరాజ్ దర్శకత్వంలో ధృవ్ విక్రమ్ సరసన తమిళ చిత్రం బైసన్ లో అనుపమ జాక్ పాట్ కొట్టింది. స్పోర్ట్స్ డ్రామా కథలో అనుపమ పాత్రకు వెయిట్ ఉందని సమాచారం. ఇప్పటికే నెట్‌ఫ్లిక్స్‌తో స్ట్రీమింగ్ హక్కుల ఒప్పందం పూర్తయిందని తెలుస్తోంది. అలాగే 'లాక్ డౌన్' చిత్రానికి ఏఆర్ జీవా దర్శకత్వం వహిస్తున్నారు.

ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉన్న 'JSK ట్రూత్ షాల్ ఆల్వేస్ ప్రైవైల్' అనే మలయాళ చిత్రంలోను అనుపమ నటిస్తోంది. 'పెట్ డిటెక్టివ్' అనే మరో తమిళ చిత్రంలో కూడా కనిపించనుంది. ఈ సినిమాకి సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా వెల్లడించాల్సి ఉంది. అనుపమ తాజా చిత్రం టిల్లు స్క్వేర్ ప్రస్తుతం Netflixలో ప్రసారం అవుతోంది.



## వితిక షేరు ఫ్యాషన్ లక్ష్యాలను అధికం చేస్తోంది

# జక్కన్న హీరోయిన్ అందం చూశారా..!



తెలుగు, హిందీ, కన్నడ భాషల్లో పలు సినిమాలు చేసి నటిగా గుర్తింపు దక్కించుకున్న ముద్దుగుమ్మ మన్నారా చోప్రా. మోడలింగ్ ద్వారా ఇండస్ట్రీలో అడుగు పెట్టిన ఈ అమ్మడు 2014 లో అంటే దాదాపు దశాబ్ద కాలం క్రితం 'జిద్' సినిమాలో నటించడం ద్వారా బాలీవుడ్ లో అడుగు పెట్టింది. తెలుగు లో జక్కన్న సినిమాతో పాటు రోగ్ ఇంకా సీత సినిమాల్లో కూడా నటించడం ద్వారా టాలీవుడ్ ప్రేక్షకులకు చేరువ అయ్యింది. ఈ మధ్య కాలంలో సినిమాల్లో కాస్త ఆఫర్లు తగ్గడంతో మళ్లీ ప్రయత్నాల కోసం తీవ్రంగా ప్రయత్నాలు చేస్తూ సోషల్ మీడియా ద్వారా సందడి చేస్తోంది. హిందీ బిగ్ బాస్ సీజన్ 17 లో పాల్గొనడం ద్వారా ఉత్తరాది ప్రేక్షకుల దృష్టిని మరోసారి ఆకర్షించింది. కెరీర్ ఆరంభంలో ఎలా అయితే అందంగా, నాజూకుగా మన్నార చోప్రా కనిపించిందో అదే విధంగా ప్రస్తుతం కూడా సోషల్ మీడియాలో అందమైన ఫోటోలు షేర్ చేయడం ద్వార కనిపిస్తోంది. తాజాగా మరోసారి మన్నారా చోప్రా అందమైన ఫోటోలను షేర్ చేసింది. విభిన్నమైన ఔట్ ఫిట్ తో మన్నారా లుక్ భలే ఉందే అన్నట్లుగా నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. సోషల్ మీడియాలో మన్నారా అందం గురించి వావ్ అంటూ ప్రశంసిస్తూ లైక్, షేర్ చేస్తున్నారు. ఢిల్లీ లో ఉన్నత చదువులు పూర్తి చేసిన మన్నార చోప్రా ముంబైకి వెళ్లింది. అక్కడ మోడలింగ్ ను కెరీర్ గా ఎంపిక చేసుకుని మెల్ల మెల్లగా మోడల్ గా సెటిల్ అయ్యేందుకు ప్రయత్నించింది. అనూహ్యంగా సల్మాన్ తో పాటు బాలీవుడ్ కు చెందిన పలువురు స్టార్స్ మరియు సెలబ్రిటీలతో యాడ్స్ లో కలిసి నటించే అవకాశం మన్నారా చోప్రాకి దక్కింది. ఆ అవకాశాల కారణంగా మన్నార కి సినిమాల్లో నటించే అవకాశాలు మొదలు అయ్యాయి. కానీ అదృష్టం కలిసి రాకపోవడంతో జక్కన్న హీరోయిన్ మన్నారా కి ఆశించిన స్థాయిలో ఆఫర్లు రాలేదు. ప్రియాంక చోప్రా కజిన్ అయినప్పటికీ మన్నారా చోప్రా కి పెద్దగా ఉపయోగం లేదు అనేది ఆమె సన్నిహితుల మాట. నటిగా బాలీవుడ్ తో పాటు సౌత్ లో అలరించే విధంగా ప్లాన్ చేసుకోవడం ఈమె చేసిన పెద్ద తప్పు అంటూ కొందరు కామెంట్స్ చేస్తూ ఉంటే మరి కొందరు మాత్రం మళ్లీ మన్నారా ఇండస్ట్రీలో బిజీ అవ్వబోతుందని, ఈసారి హిందీ ప్రేక్షకులు కచ్చితంగా మన్నారా ను అంగీకరించడం ఖాయం. తెలుగు లో కూడా మన్నారా మళ్లీ నటించాలని కొందరు నెటిజన్స్ సోషల్ మీడియాలో ఈ ఫోటోలకు కామెంట్స్ చేస్తూ మెసేజ్ లు చేస్తున్నారు.